


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA
RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 82 | 06-06-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

భారత్‌లో బంగారం ధరల్లో పతనం కొనసాగుతోంది. గత రెండు రోజులుగా తగ్గిన బంగారం ధరలో శుక్రవారం కూడా స్వల్ప స్థాయిలో కోత పడింది. అయితే, కొన్ని రోజులుగా స్థిరంగా ఉంటున్న వెండి ధర మాత్రం తగ్గింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,730కు పడిపోయింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధరలో రూ.380ల మేర కోత పడింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.350ల మేర తగ్గి రూ.1,42,750కు చేరుకుంది.

2



## యధాతథంగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు

ద్రవ్యపరపతి విధానం ప్రకటించిన ఆర్‌బిఐ

రెపోరేటును యథాతథంగా కొనసాగిస్తూ నిర్ణయం

ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం.

2



## పోలీసుల అదుపులో నేపాలీ గ్యాంగ్

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మల్కాజిగిరి చోరీ కేసులో నేపాలీ గ్యాంగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత నెలలో మల్కాజిగిరి పరిధిలోని రిటైర్డ్ ప్రొఫెసర్ నివాసంలో నేపాలీ ముఠా భారీ చోరీకి తెగబడింది. ఇప్పటికే ఈ కేసులో ఇద్దరు కీలక సూత్రధారులను పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా మరో నలుగురిని పుణెళిలో అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఆరుగురు సభ్యులు పోలీసు కస్టడీలో ఉన్నారు.

2

## నీటి ప్రాజెక్టుల పేరుతో బిఆర్ఎస్

# కోట్ల దోపిడీ



- కమిషన్లు దండుకుని ఒక్క ఎకరాకు నీరు అందించలే
- కెసిఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్ట్ చేపట్టలేదు
- కమిషన్ల కోసం కాళేశ్వరం చేపట్టినా..కూలింది
- ఉమ్మడి జిల్లాలో జూరాల మినహా అన్ని ప్రాజెక్టులో పెండింగే
- పాలమూరు ఎంపిగా ఉన్నా జిల్లాకు కెసిఆర్ చేసింది శూన్యం
- గతంలో ఇబ్బడిముబ్బడి అప్పలతో మళ్లీ అప్ప పుట్టకండా చేశారు
- జిల్లా ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం
- రెండోరోజు జిల్లాలో పర్యటించిన సిఎం రేవంత్ రెడ్డి

2 లో..



గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటి ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ నేతలు వేల కోట్ల కమిషన్లు కొల్లగొట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కమిషన్లు దండుకొని ఒక్క ఎకరానికీ నీరు అందించలేదని ఆగ్రహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి రెండోరోజు పర్యటించారు. బీఆర్ఎస్ హయాంలో కమిషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

## పర్యావరణంతో సంబంధం

# లేదని అనలేం



పరిరక్షణ బాధ్యత అందరిదీ అని గుర్తించాలి

కృష్ణకాంత్ పార్క్‌లో మొక్కలు నాటిని మంత్రి పొన్నం

ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో నాకు సంబంధం లేదని ఎవ్వరూ అనుకోవద్దని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అశోక చక్రవర్తి ఆనాడు మొక్కలు నాటారని.. ఈరోజు కూడా అది జ్ఞాపకం చేసుకుంటామని అన్నారు.

2

భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కృష్ణకాంత్ పార్క్‌లో హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 12 రోజుల పాటు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.

## భూకబ్జా కుట్రదారుడు బొల్లా బ్రహ్మానాయుడు అరెస్ట్

తమిళనాడు కాంచీపురంలో అరెస్ట్...హైదరాబాద్‌కు తరలింపు

వైకాపా నేతపై పలు సెక్షన్ల కింద కేసులు

హైదరాబాద్,

నగరంలో గండిపేట ప్రభుత్వ భూమి కబ్జా కుట్ర కేసులో ప్రధాన నిందితుడు వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడును పోలీసులు అరెస్ట్ చేశారు. తమిళనాడులోని కాంచీపురంలో అతడిని శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని హైదరాబాద్ తీసుకువచ్చారు. నిందితుడిని పోలీసులు కోర్టులో హాజరుపర్చనున్నారు. నార్సింగి పోలీసులు, సైబరాబాద్ ఈవోడబ్ల్యూ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో బొల్లా బ్రహ్మానాయుడును అరెస్ట్ చేశారు.

## పాలన చేతగాక పోతే

# రాజీనామా చేయండి

ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక లేకుంటే ఎలా

కేంద్రాన్ని తిడుతూ సమస్యలను దాటవేస్తారా

సిఎం రేవంత్‌పై మండిపడ్డ ఎంపి అర్వింద్

2



## నిధులు,నియామకాలు,

# నీళ్లలో వైఫల్యం

బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం

బిజెపి కోసం ప్రజలు ఆశగా చూస్తున్నారు

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

మహబూబాబాద్, అక్షరకలం ప్రతినిధి



తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో రాంచందర్‌రావు పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో నిధులు, నియామకాలు, సాగునీటి వ్యవస్థల్లో వైఫల్యాలు జరిగాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. అవినీతి, నిర్లక్ష్యంతో పాలన సాగిస్తోందని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ హామీ పూర్తిగా అమలు కాలేదని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి 'డబుల్ ఇంజిన్ సర్కార్' అవసరమని వెల్లడించారు. 2014 తర్వాత దేశంలో సంక్షేమం, అభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగుతోందని రాంచందర్‌రావు అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. సాంకేతికతతో పాటు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కొనసాగించాలన్నారు. శిక్షణా తరగతుల్లో చర్చించిన 12 అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని అన్నారు.

## కాంగ్రెస్ నిర్లక్ష్యంతో ప్రమాదంలో జలహక్కులు

సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ జల హక్కులు తీవ్ర ప్రమాదంలో పడ్డాయని మాజీ మంత్రి,బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఎత్తిపోతల పంపుల నిర్వహణ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దీంతో పంపులు దెబ్బతిని, కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో వైఫల్యం చోటుచేసుకుందని తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ జల హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆరోపించారు. కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ 74 శాతం వినియోగిస్తుంటే.. తెలంగాణ 25 శాతానికి పరిమితమైందని లేఖలో తెలిపారు. రైతులు, తాగునీటి అవసరాలు, పరిశ్రమల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రమాదంలో పడేసిందని మాజీ మంత్రి విమర్శించారు. సోలార్ ఆధారిత విద్యుత్ విధానాలు సాగునీటి రంగానికి ముప్పుగా మారాయని లేఖలో స్పష్టం చేశారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

### 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,730

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

భారత్‌లో బంగారం ధరల్లో పతనం కొనసాగుతోంది. గత రెండు రోజులుగా తగ్గిన బంగారం ధరలో శుక్రవారం కూడా స్వల్ప స్థాయిలో కోత పడింది. అయితే, కొన్ని రోజులుగా స్థిరంగా ఉంటున్న వెండి ధర మాత్రం తగ్గింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,730కు పడిపోయింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధరలో రూ.380ల మేర కోత పడింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.350ల మేర తగ్గి రూ.1,42,750కు చేరుకుంది. ఇక నగరంలో కిలో వెండి ధరలో రూ.5 వేల మేర కోత పడింది. ప్రస్తుతం కిలో వెండి రూ.2.8 లక్షలుగా ఉంది. విజయవాడలో కూడా దాదాపు ఇవే రేట్స్ ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర సగటున రూ.350ల మేర తగ్గింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,57,960గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,300గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,55,730గా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,42,750గా ఉంది. దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,55,880గా, 10 గ్రాముల ఆర్నమెంటల్ పసిడి ధర రూ.1,42,900గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) 24 క్యారెట్ల పసిడి ధర 4,444 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 72 డాలర్ల వద్ద కొనసాగుతోంది.పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ నేపథ్యంలో కొత్త పెట్టుబడుల విషయంలో మదుపరులు వేచి చూసే ధోరణిని ప్రదర్శిస్తున్నారని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు బుధవారం రూ.5,616.56 కోట్లు, గురువారం రూ.4,447.06 కోట్ల నికర విక్రయాలు జరిపారు. డాలర్‌తో రూపాయి మారకం విలువ 2 పైసలు పెరిగి రూ.95.74 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు పీపా ధర ఒకదశలో 2.5 శాతానికి పైగా తగ్గి 95.33 డాలర్లకు దిగివచ్చింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.700 పెరిగి రూ.1,60,300 పలకగా.. కిలో వెండి రూ.3,800 తగ్గుదలతో రూ.2,65,700కు దిగివచ్చింది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర 4,472 డాలర్లు, సిల్వర్ 73.56 డాలర్ల స్థాయిలో ట్రేడయ్యాయి.

# యథాతథంగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు

### ద్రవ్యపరపతి విధానం ప్రకటించిన ఆర్‌బిఐ
### రెపోరేటును యథాతథంగా కొనసాగిస్తూ నిర్ణయం
### ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

**ముంబై, అక్షరకలం ప్రతినిధి**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. ఇంతకుముందు ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో జరిగిన ద్రవ్య పరపతి సమీక్షల్లోనూ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను మార్చకుండా ఇలాగే ఉంచింది. అంతర్జాతీయ మార్కెట్లో అస్థిరత, పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతున్న తరుణంలో దేశీయ ఆర్థిక వ్యవస్థను సురక్షితంగా ఉంచేందుకే ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తు న్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన సమీక్షల్లోనూ ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ యథాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది మాత్రం వీటిని పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఆ తర్వాత డిసెంబరులో మరో పావుశాతం తగ్గించింది. దీంతో గతేడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. సవాళ్ల నడుమ ప్రపంచ ఆర్థికవ్యవస్థ అనిశ్చితిలో కొనసాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మనకు ఎదురయ్యే ఆటుపోట్లను తక్కువ నష్టంతో తట్టుకోగలమని విశ్వాసంతో ఉన్నాం. ఇంధన ధరలు అధికంగా ఉండటంతో వృద్ధి నెమ్మదించింది. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. దీనికి తోడు ఈ ఏడాది వర్షపాతం సాధారణం కన్నా తక్కువ ఉండటం కూడా ప్రభావం చూపించనుంది. అయితే, ఆహార నిల్వలు సరిపడా ఉండటం ఊరటనిచ్చే అంశం. అంతర్జాతీయంగా బలహీన డిమాండ్, రవాణా ఖర్చులు పెరగడం వంటివి ఎగుమతులకు సవాల్‌గా మారాయి. అయితే, దేశీయ ఆర్థిక కార్యకలాపాలు మాత్రం చాలావరకు స్థిరంగా ఉన్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి రేటు అంచనాలను 6.9శాతం నుంచి 6.6శాతానికి తగ్గిస్తున్నాం. రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలను కూడా 4.6 శాతం నుంచి 5.1శాతానికి పెంచుతున్నాం. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లకు నిబంధనలను సరళీకరించాం. ఈక్విటీ మార్కెట్‌లో ఎన్‌ఆర్‌ఐలు, ఓవర్సీస్ సిటిజన్స్ పెట్టుబడుల పరిమితిని పెంచాం. ఎక్స్ఛేంజ్ రేట్‌పై ఆర్‌బీఐ విధానాల్లో ఎలాంటి మార్పు లేదు. మన దేశీయ కరెన్సీ రూపాయికి నిర్దిష్టమైన రేటును నిర్ణయించాలనుకోవడం లేదు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఆర్థికంగా ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ఆర్‌బీఐ సిద్ధంగా, అప్రమత్తంగా ఉంది.

# పోలీసుల అదుపులో నేపాలీ గ్యాంగ్

### మల్కాజిగిరి చోరీ కేసులో పట్టివేత

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మల్కాజిగిరి చోరీ కేసులో నేపాలీ గ్యాంగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత నెలలో మల్కాజిగిరి పరిధిలోని రిటైర్డ్ ప్రొఫెసర్ నివాసంలో నేపాలీ ముఠా భారీ చోరీకి తెగబడింది. ఇప్పటికే ఈ కేసులో ఇద్దరు కీలక సూత్రధారులను పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా మరో నలుగురిని పుణెళిలో అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఆరుగురు సభ్యులు పోలీసు కస్టడీలో ఉన్నారు. వీరిని ప్రస్తుతం పుణె నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు మల్కాజిగిరి పోలీసులు తెలిపారు. రిటైర్డ్ ప్రొఫెసర్ ఇంట్లో రాత్రి సమయంలో చొరబడిన నేపాలీ గ్యాంగ్.. లక్షల రూపాయల విలువైన నగలు, నగదు, ఇతర వస్తువులను అపహరించింది. ఈ చోరీ హైదరాబాద్‌లో తీవ్ర చర్చనీయాంశమైంది. వెంటనే కేసు నమోదు చేసిన మల్కాజిగిరి పోలీసులు.. సీసీటీవీ ఫుటేజ్‌లు, సెల్‌ఫోన్ లొకేషన్ డేటా ఆధారంగా గ్యాంగ్‌ను ట్రాక్ చేశారు. నేపాలీ ముఠా దేశంలోని వివిధ నగరాల్లో చోరీలకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

# పాలన చేతగాక పోతే రాజీనామా చేయండి

### ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక లేకుంటే ఎలా
### కేంద్రాన్ని తిడుతూ సమస్యలను దాటవేస్తారా
### సిఎం రేవంత్‌పై మండిపడ్డ ఎంపి అర్వింద్

**హైదరాబాద్,**

పాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్.. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ, బీజేపీ నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి రాజకీయాలు చేయడం తగదని అరవింద్ వ్యాఖ్యానించారు. ఇది సిఎంగా ఆయన వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. వరికోతలు ప్రారంభమయ్యే ముందే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో విఫలమై కేంద్రంపై నెపం మోపడం సరికాదని విమర్శించారు. రాష్ట్రంలో ఎంత పంట ఉత్పత్తి అవుతుందో ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించకుండా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని అరవింద్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాకపోతే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# పర్యావరణంతో సంబంధం లేదని అనలేం

### పరిరక్షణ బాధ్యత అందరిదీ అని గుర్తించాలి
### కృష్ణకాంత్ పార్క్‌లో మొక్కలు నాటిని మంత్రి పొన్నం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**







మంత్రి

ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో నాకు సంబంధం లేదని ఎవ్వరూ అనుకోవద్దని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అశోక చక్రవర్తి ఆనాడు మొక్కలు నాటారని.. ఈరోజు కూడా అది జ్ఞాపకం చేసుకుంటామని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కృష్ణకాంత్ పార్క్‌లో హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 12 రోజుల పాటు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఢిల్లీ కాలుష్యపు కోరల్లో చిక్కుకుందని తెలిపారు. హైదరాబాద్‌లో అలాంటి పరిస్థితి రావొద్దని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. వాహనాల వాడకం వల్ల పొల్యూషన్‌ను తగ్గించి పర్యావరణాన్ని కాపాడొచ్చన్నారు. భవిష్యత్తులో వర్షాలు రాకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని.. అందరూ నీటిని ఆదా చేయాలని సూచించారు. బోర్లు వేస్తే నీరు వచ్చే పరిస్థితులు లేవన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంట్లో మొక్కలు నాటుకోవాలని కోరారు. ఎ÷-లాస్టిక్‌ను నియంత్రించాలని అన్నారు. భూమిలో కలిసి పోయే వ్యర్థాలను వాడితే మంచిదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలా, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఫారెస్ట్ డిపా÷-టం÷-మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# నీటి ప్రాజెక్టుల పేరుతో బిఆర్ఎస్ కోట్ల దోపిడీ

### కమీషన్లు దండుకుని ఒక్క ఎకరాకు నీరు అందించలే
### కెసిఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్ట్ చేపట్టలేదు
### కమిషన్ల కోసం కాళేశ్వరం చేపట్టినా..కూలింది
### ఉమ్మడి జిల్లాలో జూరాల మినహా అన్ని ప్రాజెక్టులో పెండింగే
### పామూరు ఎంపిగా ఉన్నా జిల్లాకు కెసిఆర్ చేసింది శూన్యం
### గతంలో ఇబ్బడిముబ్బడి అప్పులతో మళ్లీ అప్పు పుట్టకండా చేశారు
### జిల్లా ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం
### రెండోరోజు జిల్లాలో పర్యటించిన
### సిఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి**



గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటి ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ నేతలు వేల కోట్ల కమిషన్లు కొల్లగొట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కమిషన్లు దండుకొని ఒక్క ఎకరానికీ నీరు అందించలేదని ఆగ్రహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి రెండోరోజు పర్యటించారు. బీఆర్ఎస్ హయాంలో కమిషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టులను సందర్శిస్తున్న సీఎం.. రెండోరోజు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. అనంతరం కరివెన రిజర్వాయర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో జూరాల మినహా అన్ని ప్రాజెక్టులూ పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా జరగలేదు. పంపులు, లిఫ్ట్ పనుల్లో అవినీతిపై మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి ఏళ్ల తరబడి పోరాడారు. జిల్లా నలుమూలలా తిరిగి ప్రాజెక్టు పనులను కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు. . మేం పనులు చేపడుతుంటే వాళ్లు రాజకీయ కార్యాచరణ చేపడుతున్నారు. సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి క్షేత్రస్థాయి పర్యటన చేశా. పనులు పరిశీలించి భవిష్యత్‌లో ఎలాంటి చర్యలు చేపట్టాలనేదానిపై నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారని మండిపడ్డారు. కష్టకాలంలో పాలమూరు నుంచి కేసీఆర్‌ను ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తారని ఆశించాం. కృష్ణా జలాలు పూర్తిగా జిల్లాలో ప్రవహించినా ఎన్నడూ ఒడిసి పట్టుకోలేదు. కేసీఆర్ సీఎం అయ్యాక పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేస్తారనుకున్నాం. ప్రాజెక్టుల గురించి ప్రశ్నిస్తే అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారని ఎద్దేవా చేశారు. పాలమూరు-రంగారెడ్డి పూర్తయితే 26 లక్షల ఎకరాలకు ఆయకట్టు వచ్చేది. రూ.27వేల కోట్లు ఖర్చు చేసి పంపులు, లిఫ్ట్ పనులు పూర్తిచేశారు. ఈ పనులతో కేసీఆర్ ఇంట్లో కనకవర్షం కురిసింది. కమిషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా జరగలేదు. కానీ.. ప్రాజెక్టులు పూర్తయినట్లు కేసీఆర్ ఎలా భావించారని అన్నారు. మేం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల కోసం రూ.22వేల కోట్లు ఖర్చు చేశాం. వీటిలో రూ.8 వేల కోట్లు ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఇచ్చాం. ఈ జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కావాలంటే 4వేల ఎకరాల భూసేకరణ చేయాలి. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చేయకుండా రిజర్వాయర్లలో నీళ్లు నింపగలమా?రెండేళ్లలో పనులు పూర్తిచేయాలని కంకణం కట్టుకుని ముందుకెళ్తున్నాం. గతంలో విపరీతంగా అప్పులు తేవడం వల్ల ఇప్పుడు ప్రాజెక్టులకు అప్పులు తెచ్చుకోలేని పరిస్థితి వచ్చింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.55వేల కోట్ల అంచనా వేసి రూ.27వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 50 శాతం నిధులూ ఖర్చు పెట్టకుండా 90 శాతం పనులెలా పూర్తవుతాయి? ఉన్నదంతా దోచుకుని మమ్మల్ని దోషులుగా నిలబెడదామనే భ్రమల్లో ఉన్నారు. నాపై కోపంతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ తొక్కిపెట్టారని రేవంత్ రెడ్డి అన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం. భూసేకరణకు రూపాయి ఎక్కువైనా ఇచ్చి సమస్యలు పరిష్కరిస్తాం. జిల్లాలో ప్రాజెక్టుల పూర్తికి సంపూర్ణంగా కట్టుబడి ఉన్నాను. తక్కువ భూసేకరణతో ఎక్కువ నీళ్లు నిల్వ చేసుకునే ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేస్తాం. కర్ణాటకతో సమన్వయం చేసుకుని ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటాం. బ్రిడ్జ కమ్ బ్యారేజీల కోసం అధ్యయనం చేస్తున్నాం. పనులకు అడ్డుపడకుండా ఉండాలని బీఆర్ఎస్ నేతలను కోరుతున్నా. ఆ పార్టీ నేతల వ్యాఖ్యలకు పైసా విలువ లేదు. కేసీఆర్ రద్దయిన వెయ్యి రూపాయల లాంటివారు. బీఆర్ఎస్ పార్టీకి, నేతలకు గతమే ఉంది.. భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ప్రాజెక్టయినా మొదలుపెట్టి పూర్తి చేసిందా చెప్పాలి. ప్రాణహిత-చేవెళ్ల పేరు, ఊరు మార్చి దోపిడీ చేయడమే కేసీఆర్‌కు తెలుసు. ఆయన సొంతంగా మొదలుపెట్టిన ప్రాజెక్టు ఒక్కటీ రాష్ట్రంలో లేదు. కాళేశ్వరం కూలిన తర్వాత చుక్క నీళ్లు తీసుకోకుండా ఎక్కువ వరి ఉత్పత్తి చేశాంఅని రేవంత్ అన్నారు. జిల్లాకు కారు పార్టీ అధినేత తీరని అన్యాయం చేశారని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. నీటి ప్రాజెక్టులపై బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారం చేస్తోందని.. వారి పాలనలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేశారని రేవంత్ పేర్కొన్నారు. ఒక్క కాళేశ్వరంపైనే రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టారని.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును తీవ్ర నిర్లక్ష్యం చేశారన్నారు. అది పూర్తి చేసి ఉంటే 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరిచ్చే అవకాశం ఉండేదన్నారు. ఈ ప్రాజెక్టు కోసం రూ.27 వేల కోట్లు ఖర్చు చేశారని.. వేల కోట్లు పెట్టి కేవలం పంపులు, లిఫ్టులు మాత్రమే నిర్మించారని సీఎం రేవంత్ మండిపడ్డారు. నీటి పారుదల శాఖలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఇప్పటికీ నగదు చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. గత 30 నెలల్లో రూ.52 వేల కోట్లకు పైగా అసలు, వడ్డీ చెల్లించినట్లు ఆయన పేర్కొన్నారు.తమ ప్రభుత్వంలో ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రతి 6 నెలలకోసారి ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకెళ్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ పర్యటనలో సిఎం వెంట మంత్రలుఉ ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తదితరులు ఉన్నారు.



# భద్రాచలం కోర్టు ఆవరణలో. ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు.

అక్షర కలం / భద్రాచలం



శుక్రవారంరోజున"ప్రపంచపర్యావరణ దినోత్సవం" సందర్భంగా భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మరియు అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంఅత్యంత ఉత్సాహంగాజరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం జీఖీజవీ కోర్టు మేజిస్ట్రేట్ శివనాయక్, మరియుఅడిషనల్. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ దుర్గా భవాని, విచ్చేసి,కోర్టుప్రాంగణంలోమొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూభాగస్వాములుకావాలని,భావి తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి మొక్కలు నాటడం ఎంతోఅవసరమనివారుఈ సందర్భంగాపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి. శ్రీనివాసన్,ప్రధాన కార్యదర్శి పూసాల. శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రెటరీ తాతా. లలిత, లేడీస్ రిప్రజెంటిటివ్ ఎం. తరుణి, సీనియర్ న్యాయవాదులు పేరాల. నాగరాజు,బండారు. అరుణ్ చంద్, పామరాజు. తిరుమలరావు,రామ. తిరుపతి,దాట్ల. సంధ్య,కొత్తపల్లి. రాంబాబు,విజ్జగిరి. రవితేజ,పాల్గొని మొక్కలు నాటారు. వీరితో పాటు బార్అసోసియేషన్సభ్యులుమరియు ఇతర న్యాయవాదులు,కోర్టుసిబ్బంది తదితరులుపెద్దసంఖ్యలోపాల్గొని ,పర్యావరణహితాన్నికాంక్షిస్తూ. మొక్కలునాటారు. పర్యావరణాన్నికాపాడడంలోన్యాయవాదసంఘం ఎల్లప్పుడూముందుంటుందనిఅసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కొడెం లక్ష్మీనర్సు మృతి

## పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పిస్తున్న- సిపిఎం నాయకులు..

అక్షర కలం/ కారేపల్లి:



కారేపల్లి : సింగరేణి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన సిపిఐ(ఎం)పార్టీ సీనియర్ నాయకులు కొడెం లక్ష్మీ నర్సు(60) శుక్రవారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న లక్ష్మీనర్సు పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. అమరజీవి ఏలూరు లక్ష్మీనారాయణ నాయకత్వంలో లక్ష్మీనర్సు తన అన్న కోడెం అనంత రాములు తో కలిసి పూర్వ ఇల్లందు డివిజన్ లో సీపీఐ(ఎం)నిర్వహించే ప్రజా పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు. మధిర మాజీ శాసనసభ్యులు అమరజీవి బోడెపుడి వెంకటేశ్వరరావు కారు డ్రైవర్ కామ్రేడ్ కొడెం లక్ష్మీనర్సు సుదీర్ఘకాలం పనిచేశారు. లక్ష్మీనర్సు భార్య పద్మ గతంలో మృతి చెందింది. గాంధీనగర్ లో లక్ష్మీనర్సు మృతదేహంపై నాయకులు సిపిఐ(ఎం)పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులైన కుమార్తెలు స్వాతి, రాణి లకు సానుభూతిని తెలియజేశారు. నివాళ్లు అర్పించిన వారిలో సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్, సీనియర్ నాయకులు కరపటి వీరస్వామి, కేసగాని రామ్మూర్తి, ఈసం వెంకటేశ్వర్లు, కరపటి లక్ష్మయ్య, గోవర్ధనగిరి దశరథ్, జాగటి నాగేశ్వరరావు, కొడెం బోస్, బాయమ్మ, నీలిమ, గోపి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల ను పంపిణీ చేసిన ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్మత్ర డా నియల్.

అక్షరకలం / ఇల్లందు.



ఇల్లందు పట్టణంలోని 4వ వార్డులోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరలను శుక్రవారం ఇల్లందు మున్సిపల్ ఛైర్పర్సన్ దొడ్డకిరణ్మత్ర డానియల్ పంపిణిచేశారు. 4వ వార్డు కౌన్సిలర్ కుష్బూ మున్నాభాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మాట్లాడుతూ, మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు మహిళలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రతి అర్హత మహిళకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా మున్సిపాలిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇది మహిళా పక్షపాతి ప్రభుత్వమని తెలిపారు. రానున్న కాలములో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. అర్హులైన పేద మహిళలు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకపోతే వారు మున్సిపల్ కార్యాలయంలో ధరఖాస్తూ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆజం, వార్డ్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు ప్రజాప్రతినిధులు స్థానిక మహిళల పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న టిజిఎస్ జిడిసిఎఫ్ఎల్ చైర్పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి సరిత తిరుపతయ్య

జడ్చర్లలో ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తున్న సందర్భంగా, హైదరాబాద్ నుండి కడప వైపు ప్రయాణిస్తున్న వాహనాలు కొత్తకోట -- పెబ్బేరు మధ్య జాతీయ రహదారిపై ఒకదానికొకటి ఢీకొని ప్రమాదానికి గురయ్యాయి. పర్యటనలో భాగంగా అటుగా వెళ్తున్న లిశ్రీమతి సరిత తిరుపతయ్య ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ప్రమాదంలో గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, వారికి అందుతున్న వైద్య సహాయం గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులతో చర్చించి సహాయక చర్యలు మరింత వేగవంతం చేయాలని సూచించారు. అలాగే బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.




# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

## జిల్లా విద్యాశాఖ అధికారులకు టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం వినతి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డి ఈ ఓ, డిఐఈ ఓ జిల్లా విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్, వెబ్, కేబుల్, డెస్క్, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ ల తో పాటు వివిధ విభాగాలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయం సూపరెంట్ నాగజ్యోతి లకు వారి కార్యాలయాలలో శుక్రవారం వినతి



పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యు జె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు నిత్యం సమాజ శ్రేయస్సు కోసం పరితపిస్తూ ఉంటారని, వారి పిల్లలకు ప్రవేట్, ఎయిడేడ్, పాఠశాలలు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా జర్నలిస్టు పిల్లలకు ఈ అవకాశాన్ని కల్పిస్తూ సర్కులర్ జారి చేసే వారిని దీని ఫలితంగా అనేక మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరిందని, 2026- 27 విద్యా సంవత్సరానికి కూడా ఇటు డిఇఓ, అటు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పందించి సర్కులర్లను విడుదల చేసి జర్నలిస్టు పిల్లలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, సహాయ మూల జీవన్ రెడ్డి, మురళి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, సంతోష్, యాదగిరి, నాగశేఖర్ ,రవీందర్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్ , పాశం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ , సాయి, లింగయ్య, గౌరీ శంకర్ ,రాంబాబు, శ్రీనివాస్, సీతారాములు, సంజీవరెడ్డి, నరసయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

## టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

## ఇంచార్జ్ డిపిఆర్ఓ కు జర్నలిస్టుల బృందం వినతి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడేషన్ కార్డులు అందివ్వాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్లోని డి పి ఆర్ ఓ కార్యాలయంలో ఇన్చార్జి డి పి ఆర్ ఓ ఆయుబ్ ఖాన్ ను టి యు డబ్ల్యు జే ( టి జే ఎఫ్) జర్నలిస్టుల బృందం కలిసి వినతి



పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యు జే ( టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా జర్నలిజం రంగాన్ని నమ్ముకుని వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని, ప్రధానంగా చిన్న, మధ్య తరగతి పత్రికలకు సంబంధించిన జర్నలిస్టులకు ప్రధాన పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటుగా అందరికీ ఒకేసారి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. తప్పుడు ఫిర్యాదులు చేసే వారి పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న, మధ్య తరగతి, డెస్క్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్, శాటిలైట్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులు సకాలంలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కమిటీ మెజార్టీ సభ్యుల తీర్మానం మేరకు తక్షణమే అక్రిడేషన్ కార్డులు ఒకేసారి విడుదల చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, సహాయ మూల జీవన్ రెడ్డి, మురళి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, సంతోష్, గిరి, నాగశేఖర్ ,రవీందర్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్ , పాశం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ , సాయి, లింగయ్య, గౌరీ శంకర్ ,రాంబాబు, శ్రీనివాస్, సీతారాములు, సంజీవరెడ్డి, నరసయ్య, రామ్ ఎస్ వి రెడ్డి, రవి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం గద్వాల పట్టణంలోని ఎస్వి ఈవెంట్ హల్ లో జిల్లా అధ్యక్షులు టి.రామాంజనేయులు అధ్యక్షతన 4,5 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణ శిబిరంలో జిల్లా నలుమూలల నుండి సుమారు 250 మంది పార్టీ ప్రతినిధులు, పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ రెండు రోజుల పాటు జరిగిన కార్యక్రమాలు ముగింపు సమరోప్ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. సైదాంతిక భూమిక, బిజెపి చరిత్ర వికాసం, కార్య విస్తరణ పై మన ఆలోచన, మన కార్య పద్ధతి, భావజాల పరివార క్షేత్రాలు, కార్యకర్త వికాసం మరియు బాధ్యతలు, దేశం ఎదుర్కొంటున్న రాజకీయ సామాజిక సవాళ్లు, మోదీ



ప్రభుత్వంలో పేదల సంక్షేమ పథకాలు చిట్టచివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు100% లబ్ధిదారుల సంతృప్తి, సోషల్ మీడియా ప్రాముఖ్యత ,మరియు కొత్త సాంకేతిక పరిజ్ఞానం, మరియు మీడియా నిర్వహణ మరియు ఏర్పాట్లు, వ్యవహారిక ఆలోచనలు, బూత్ నిర్వహణ మన్ కీ బాత్ మరియు సార్ గీత్ వంటి 12 అంశాల పైన రాష్ట్ర పార్టీ నుండి 12 మంది వక్తలు వచ్చి క్లుప్తంగా వివరించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ దేశంలో ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాకుండా జాతీయ పునర్నిర్మాణానికి అంకితమైన ఉద్యమంగా ఎదిగిందని పేర్కొన్నారు. సిద్ధాంతాలు, విలువలు, క్రమశిక్షణ, సేవా భావం ఆధారంగా పార్టీ కార్యకర్తలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు. బిజెపి చరిత్ర, వికాసం, సిద్ధాంతాలపై సమగ్ర అవగాహన ప్రతి కార్యకర్తకు ఉండాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై విశిష్ట స్థానాన్ని సంపాదించిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. దేశం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అర్థం చేసుకొని ప్రజలకు సరైన దిశానిర్దేశం చేయగల నాయకత్వాన్ని కార్యకర్తలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి బాపు రెడ్డి , బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి,జిల్లా ప్రశిక్షణ ప్రభారి రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవికుమార్ ఎక్బోటే, కెకె రెడ్డి, శ్యామ్ రావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి ,అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థులు బలిగేరా శివారెడ్డి, రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్లు టి. కృష్ణ వేణి, బండల పద్మావతి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, కౌన్సిలర్ కుమ్మరి శ్రీను,శాలన్న,చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

# చింతపల్లి ఎస్బీఐలో భారీ కుంభకోణం

## రూ.70 లక్షలు స్వాహా

## భూములు లేకపోయినా నకిలీ పట్టాలతో బినామీ రుణాలు

## రైతులకు రికవరీ నోటీసులు రావడంతో వెలుగులోకి వచ్చిన ఉదంతం

## గత మేనేజర్ హయాంలోనే అక్రమాలు

## ప్రస్తుత మేనేజర్ వివరణ

అక్షరకలం దేవరకొండ

నల్గొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఎస్బిఐ) శాఖలో బినామీ రుణాల భారీ కుంభకోణం వెలుగుచూసింది. అమాయక ప్రజలు, రైతుల పేరిట నకిలీ పత్రాలు సృష్టించి బ్యాంక్ సిబ్బంది దాదాపు 70 లక్షల రూపాయల వరకు నిధులు స్వాహా చేసినట్లు తెలుస్తోంది. తమకు ఎటువంటి భూమి లేకపోయినా, బ్యాంకు నుండి లోన్ రికవరీ నోటీసులు అందడంతో బాధితులు ఒక్కసారిగా అవాక్కయ్యారు.

### అసలేం జరిగిందంటే...

మండల పరిధిలోని అజినాపురం గ్రామానికి చెందిన సుమారు 20 మంది రైతులతో పాటు.. వింజమూరు, వెంకటంపేట, నిలువలపల్లి గ్రామాలకు చెందిన మరో 25 నుండి 30 మంది ప్రజల పేరిట బ్యాంకు అధికారులు నకిలీ పాస్ బుక్కులు సృష్టించారు. బాధితులకు కనీసం సొంత భూమి కూడా లేకపోయినా, ఒక్కొక్కరికి మూడు ఎకరాల చొప్పున భూమి ఉన్నట్లు తప్పుడు పట్టాలు సృష్టించారు. ఆ పత్రాల ఆధారంగా ఒక్కొక్కరి పేరు మీద రూ. 1.50 లక్షల నుండి రూ. 1.55 లక్షల వరకు క్రాప్ లోన్లు (పంట రుణాలు) మంజూరు చేసి, ఆ సొమ్మును బ్యాంక్ సిబ్బందే డ్రా చేసుకున్నారు.

### నోటీసులతో బయటపడ్డ భాగోతం...

ఇటీవల బ్యాంకు నుండి బాధితుల మొబైల్ ఫోన్లకు, ఇళ్లకు 'రుణాలు చెల్లించాలి' అంటూ రికవరీ నోటీసులు రావడంతో ఈ వ్యవహారం రచ్చకెక్కింది. దీంతో ఆగ్రహానికి గురైన అజినాపురం తదితర గ్రామాల బాధితులు పెద్ద ఎత్తున చింతపల్లి ఎస్బీఐ శాఖకు చేరుకుని అధికారులను నిలదీశారు. మాకు అసలు భూమే లేదు, బ్యాంకుకు వచ్చి లోన్ అడగలేదు.. అలాంటిది మా పేర్లపై లక్షల రూపాయల అప్పులు ఎలా సృష్టిస్తారు.? అంటూ అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

### ఉన్నతాధికారుల విచారణకు ఆదేశం...

ఈ కుంభకోణంపై ప్రస్తుత బ్యాంకు మేనేజర్ స్పందిస్తూ.. ఈ అక్రమాలన్నీ గతంలో పనిచేసిన మేనేజర్ హయాంలోనే జరిగాయని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంతో ప్రస్తుత సిబ్బందికి ఎలాంటి సంబంధం లేదని, ఇప్పటికే ఈ మోసంపై బ్యాంకు ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశామని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారి నుండి నిధులు రికవరీ చేస్తామని, అమాయక రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా పూర్తి న్యాయం చేస్తామని మేనేజర్ హామీ ఇచ్చారు. తమ ప్రమేయం లేకుండానే తప్పుడు లోన్లు సృష్టించి మోసానికి పాల్పడిన సదరు పాత మేనేజర్, సిబ్బందిపై పోలీసులు, బ్యాంక్ ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు ఈ రుణాల నుండి విముక్తి కల్పించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# తెలంగాణలో సెంటిమెంట్ రాజకీయం !

తెలంగాణను ముంచిన వారంతా ఇప్పుడు వీరతాళ్లు వేసుకుని..నా తెలంగాణ అంటూ ఊరేగుతున్నారు. విగ్రహాల పేరుతో కొందరు నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నారు. తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడ్డదని వాపోతున్నారు. ఇప్పుడు తెలంగాణ సెంటిమెంట్ కోసం మళ్లీ రాజకీయ రగడ మొదలయ్యింది. ఎవరికి వారు తామే తెలంగాణ భావి విధాతలమని మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్‌ను బూచిగా చూపి ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతున్నారు. నిజానికి తెలంగాణ ఏర్పడ్డ తరవాత జరిగిన ద్రోహం, అంతకుముందు ఎప్పుడూ జరగలేదు. ఉమ్మడి ఎపిలో జరగనంత దోపిడీ గత 12 ఏళ్లుగా సాగుతోంది. ఎక్కడిక్కడ భూములు దోచుకున్నారు. అప్పుల చేసి దోచుకున్నారు. తెలంగాణను అప్పుసుల కుప్పచేసి అనుభవిస్తున్నారు. ఎవరికి వారు తామే తెలంగాణను ఉద్దరించామని




చెప్పుకుంటున్నారు. నిరుద్యోగ సమస్య తీరలేదు. నీటి సమస్యలు తీరలేదు. నిధులు పారించలేదు. అంతెందుకు రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరలకు కొని సేకరణ సక్రమంగా చేయడంలో కూడా విఫలం అయ్యారు. మక్క, జొన్న, మిర్చి, పత్తి రైతులు ఏటా పడుతున్న కష్టాలను పట్టించుకోని అసమర్థులుగా మిగిలి పోయారు. ఇకపోతే తెలంగాణలో కొత్తగా ఆస్తులు సృష్టించలేదు. అయినా పాలకులుగా పనిచేసిన వారు తామే తెలంగాణను ఉద్దరించామని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ప్రజలకు పెన్షన్లు, ఇళ్లు, ఆరోగ్యశ్రీలు ఎరగా వేసి దర్జాగా దోచేస్తున్నారు. నిజానికి ఉమ్మడి ఎపి నుంచి తెలంగాణ విడివడ్డాక తెలంగాణ అభివృద్ధి చెందిందా..లేక అప్పుల పాలయ్యిందా అంటే..అప్పుల పాలయ్యిందని లెక్కలు చెబుతున్నాయి. సమయానికి జీతాలు ఇవ్వలేని వారు పాలకులు అయ్యారు. హైదరాబాద్ మీ అయ్య జాగీరా అని జనసేనాని పవన్ కళ్యాణ్ అనగానే కొందరు ఒంటి కాలిపై లేచి..అవును మా అయ్య జాగీరే అంటున్నారు. ఎందుకంటే మూడో వ్యక్తి వస్తే..దోచుకోవడానికి అవకాశం ఉండదు కనుక...ఎగిరెగిరి పడుతున్నారు. తెలంగాణ సమాజాన్ని బెదిరిస్తున్నావంటూ పవన్‌ను చీల్చి చెండాడేంత పని చేశారు. పవన్ మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలు నిజంగానే తెలంగాణలోని కొందరికి బాధ కలిగించాయి. అందులో అనుమానం లేదు. రాజకీయంగా తెలంగాణలో ఉన్న కొందరు జనసేనలోనూ ఉన్నారు. వారికి పదవులు రావాలంటే జనసేన పక్షాన పోటీ చేయాల్సిందే. రాజకీయ పార్టీ అన్న తరవాత పోటీకి సై అంటుంది. జనసేన కూడా అదే చేసింది. అయితే మిగతా ప్రాంతాలకు, తెలంగాణకు ఓ రేఖ అడ్డంగా ఉంది. అదే సెంటిమెంట్. తెలంగాణ ప్రజలను ముంచిందే సెంటిమెంట్. ఆ సెంటిమెంట్‌తోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డది. అది అడ్డం పెట్టుకునే కెసిఆర్ కుటుంబం పదేళ్లు దర్జాగా తెలంగాణలో పాగా వేసి, ఇష్టారాజ్యంగా దోచుకున్నది. పదవులు, డబ్బులు, భూములు దోచేసారు. లక్షల కోట్లు తెలంగాణ నెత్తిన అప్పులు పెట్టారు. తరవాత గత రెండేళ్లుగా కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోంది. అభివృద్ధి పేరిట ఊదరగొట్టిన కాంగ్రెస్ నేతలు పప్పు బెల్లాల్లా తెలంగాణను పంచుకుంటున్నారు. భూములు యధేచ్ఛగా అమ్మేస్తున్నారు. ఈ క్రమంలో పవన్ రాకతో మరోమారు సెటిమెంట్ రగిల్చి బాగుపడాలన్న ధోరణిలో పొన్నం ప్రభాకర్, కెటిఆర్, కవితలు తామే అసలుసిసలు తెలంగాణ వారుసులమని చెప్పుకునే ప్రయత్నంలో పడ్డారు. తెలంగాణ సమాజం అస్తిత్వ సంక్షోభంల పడుతున్నదనీ గొంతు చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఆంధ్రా ఆధిపత్యం కిందకు వెళుతోందని ప్రకటించుకున్నారు. పవన్ కళ్యాణ్ ఎంట్రీ వెనక బిజెపి, మోడీ ఉన్నారని ఆరోపిస్తున్నారు. తెలంగాణ కూడా భారతదేశంలోనే ఉందని, అందుకు బిజెపి ఎక్కడైనా పావులు కదుపుతుందని తెలుసుకోవాలి. బిజెపికి తెలంగాణ కూడా ఒక రాష్ట్రమని తెలుసు. ఇక్కడ పాగా వేయాలని ఎప్పటనుంచో కలలు కంటోంది. కనుక దాని ప్రయత్నాల్లో అది ఉంది. ఇది రాజకీయం. కెసిఆర్ కూడా భారత రాష్ట్ర సమితి అంటూ దేశాన్ని ఏలుతానని అన్ని రాష్ట్రాలు తిరిగారు. దానిని ఎవరైనా తప్పుపట్టారా అన్నది కెటిఆర్ చెప్పాలి. రాజకీయ పార్టీ పెట్టి ఇక్కడ వైఎస్ షర్మిల కూడా పాదయాత్ర చేశారు. తాను తెలంగాణ బిడ్డనని ప్రకటించుకున్నారు. అప్పుడు లేని రోషం ఇప్పుడే ఎందుకు వచ్చిందన్నది ప్రశ్న. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం స్వరాష్ట్రంలో ఆంధ్రా వలసవాదం పెరిగింది. దానికి కెసిఆర్ ఆద్యులు. ఆయనే మాకు ఆంధ్రాతో పేచీ లేదంటూ..జగన్‌ను పిలిచి భోజనం పెట్టి అలయ్ భలయ్ చేసుకున్నారు. కృష్ణా నీటిని ఎపికి దోచి పెట్టారని వస్తున్న ఆరోపణలకు కెసిఆర్ బృందం నుంచి సమాధానం లేదు. తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకుని, హైదరాబాద్ సంపదను కొల్లగొట్టడానికి వస్తున్నారని జనసేనాని పవన్ కళ్యాణ్‌ను విమర్శించే ముందు..ఇక్కడ ఎంత కొల్లగొట్టారో చెప్పాలి. ధరణి పేరుతో మోసాలు. కాళేశ్వరం పేరుతో దగా. టెలిఫోన్ ట్యాపింగ్. అస్మదీయులకు రాజ్యసభ పదవులు.. ఇలా చెప్పకుంటూ పోతే కథలు కోకొల్లలు. ఇప్పుడు రెండేళ్ల పాలనలో మంత్రులందరిపైనా అవినీతి గుప్పు మంటోంది. అయినా ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. తెలంగాణ మేధావులు నోరు మెదపడం లేదు. కాంగ్రెస్ వచ్చాకనే స్వేచ్ఛ వచ్చిందని కోదండరామ్ సార్ అంటున్నారు. అంటే కెసిఆర్ ఉన్నంతకాలం నిరంకుశ పాలనలో మగ్గామనే అర్థం కదా. తెలంగాణ అస్తిత్వం మీద దాడిలో, మోదీ, చంద్రబాబుల ఉమ్మడి ప్రణాళిక దాగి ఉందని ఘోషిస్తున్న వారు, ఏ రకమైన దాడి జరిగిందో చెప్పాలి. ఈ గడ్డపై నివస్తిస్తూ ఇక్కడే మమేకమైన వారంతా తెలంగాణ బిడ్డలే. వాళ్ల పిల్లల భవిష్యత్తు, వారి ఉద్యోగాలు, వ్యాపారాలు అన్నీ ఈ తెలంగాణ రాష్ట్రంతోనే ముడిపడి ఉన్నాయి. రాజకీయ పార్టీలు అన్ని చోట్లా తమ అస్తిత్వం కోసం ప్రయత్నం చేస్తుంటాయి. కెసిఆర్ కుటుంబానికి చెందిన పార్టీలే తెలంగాణకు ప్రతినిధులు కాదు. తెలంగాణ కోసం కష్టపడే వారు ఎవరైనా రాజకీయలు చేసుకునే హక్కు ఉంటుంది. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పోటీ చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనిని తప్పుపట్టడానికి లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అధికారం చలాయించిన సమైక్య పాలకులు, తెలంగాణ ఏర్పాటుతో అధికారం చేపట్టిన వారు కూడా తెలంగాణను నిలువునా దోచుకున్నారు. కాబట్టి ఎవ్వరు కూడా తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడలేదు. తమ స్వార్థ రాజకీయం కోసమే పోరాడారు. ఇంకా పోరాడుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా ఇదే సెంటిమెంటుతో తమ ఉనికి కోసం కొందరు ఇప్పుడు నానా యాగీ చేస్తున్నారని గుర్తిస్తే మంచిది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని.. -జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల జూన్ 5 (అక్షర కలం)



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణ కేంద్రంలోని గన్ పార్క్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, మున్సిపల్ కౌన్సిలర్ బోయినపల్లి ప్రశాంత్ రావు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలానికి ముందే జాతీయ రహదారి-65పై పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలి::జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..




జాతీయ రహదారి-65పై సంగారెడ్డి నుండి పటాన్‌చెరు వరకు కొనసాగుతున్న రోడ్డు విస్తరణ, నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు, వాటర్ లాగింగ్ పాయింట్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ స్తంభాల తరలింపు, నీటి పైప్‌లైన్ల షిఫ్టింగ్, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత ఏడాది ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న బ్లాక్ స్పాట్ల వద్ద తాత్కాలిక భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీలపై స్లాబులు ఏర్పాటు చేసి మూసివేయాలని చెప్పారు. అవసరమైన చోట వాటర్ పైప్‌లైన్లను వెంటనే షిఫ్ట్ చేయడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని జాతీయ రహదారి అధికారులకు సూచించారు.రోడ్డు విస్తరణ పనులకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తక్షణమే తరలించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్, యుటిలిటీల షిఫ్టింగ్ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. అలాగే రోడ్డు విస్తరణకు ప్రభావితమవుతున్న నివాస భవనాల యజమానులకు పరిహారం చెల్లించి తొలగింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.జాతీయ రహదారి పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రహదారికి ఇరువైపులా ఎక్కడా చెత్తాచెదారం పేరుకుపోకుండా మున్సిపల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పెద్దాపూర్ పట్నం డాబా ఎదురుగా ఉన్న కల్వర్టును పరిశీలించిన కలెక్టర్, వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా కల్వర్టు వెంట్లను ముందుగానే శుభ్రపరిచి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీలు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఆర్ అండ్ బీ అధికారులు, జాతీయ రహదారుల డీఈఈ రామకృష్ణ, ఈఈ శ్రవణ్ ప్రకాష్, జీఎం రమేష్, ఆర్‌కేసీపీఎల్ కాంట్రాక్టర్ జయప్రకాష్, సంగారెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్లు, డీఎస్పీలు, ఆర్డిఓ,తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో క్వాంటం సాంకేతికపై పరిశోధన

## జేఆర్ఎఫ్ కోసం ఆహ్వానం

## ఈనెల 12లోగా దరఖాస్తు చేసుకోవాలి

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..




క్వాంటం టెక్నాలజీల కోసం షట్కోణ బోరాన్ నైట్రైడ్ లో రుణాత్మక ఆవేశం గల ఏక బోరాన్ ఖాళీల నిర్ధారిత సృష్టి, లక్షణాల నిర్ధారణ ప్రాజెక్టును హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం చేపట్టింది. భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక శాఖ (డీఎస్టీ) నిధులతో కూడిన ఈ ప్రాజెక్టులో జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. అత్యాధునిక నానోఫ్యాబ్రికేషన్ పద్ధతులను ఉపయోగించి షట్కోణ బోరాన్ నైట్రైడ్ (హ్ర-దీచీ)లో క్వాంటం లోపాలను సృష్టించడానికి, అధ్యయనం చేయడానికి అధునాతన పద్ధతులను అభివృద్ధి చేయడంపై ఈ ప్రాజెక్టు దృష్టి పెడుతుందని వివరించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న క్వాంటం టెక్నాలజీస్ రంగానికి దోహదపడేలా, విస్తృతమైన స్పెక్ట్రోస్కోపిక్, మైక్రోస్కోపిక్ లక్షణీకరణ ద్వారా క్వాంటం ఉద్గార ధర్మాలను అన్వేషించడమే ఈ పరిశోధన లక్ష్యమన్నారు.ఐఐటీ బొంబాయి, రోమ్ (ఇటలీ)లో ఉన్న సాపియెంజా విశ్వవిద్యాలయాల సహకారంతో ఈ ప్రాజెక్టును గీతం హైదరాబాదులో నిర్వహించనున్నారు. ఎంపికైన అభ్యర్థికి అధ్యాపకులు, పోస్ట్ డాక్టోరల్ పరిశోధకులు, డాక్టోరల్ స్కాలర్లతో కూడిన అంతర్జాతీయ పరిశోధన బృందంతో కలిసి పనిచేసే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లో బీటెక్ లేదా ఎంటెక్ అర్హతలు కలిగి, సెమీకండక్టర్ పరికరాలు, ఎలక్ట్రానిక్ మెటీరియల్స్ లో బలమైన పునాది ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గేట్ అర్హత, మునుపటి ప్రయోగాత్మక పరిశోధన అనుభవం, శ=ణ, రాజువీ, చాఖీవీ, ఫోటోల్యూమినిసెన్స్ (గ్రా), రామన్ స్పెక్ట్రోస్కోపీ వంటి అధునాతన క్యారెక్టరైజేషన్ టెక్నిక్ లపై పరిచయం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.మూడేళ్ల కాల పరిమితి ఈ జేఆర్ఎఫ్ కు అర్హతను బట్టి ఫెలోషిప్ అందించబడుతుందని, తొలి రెండేళ్లు నెలకు 37 వేల రూపాయలతో పాటు ఇంటి అద్దె, మూడో ఏడాది సీనియర్ రీసెర్చ్ ఫెలోగా నెలకు 42 వేల రూపాయలు, హెచ్ఆర్ఏ చెల్లిస్తామని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకుడి (పీఐ)గా డాక్టర్ శాంతను సాహా నాయకత్వం వహిస్తారని, ఈ ప్రాజెక్టు కోసం 45.43 లక్షల రూపాయల గ్రాంటు డీఎస్టీ మంజూరు చేసినట్టు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యా నేపథ్యం, పరిశోధన అనుభవాన్ని వివరిస్తూ, తాజా బయోడేటాకు ఒక సంక్షిప్త లేఖను జతచేసి ంయిష్టు2ఏస్ట్రఖ్ఘఏ.వంబ కు పంపాలన్నారు. ఈనెల 12వ తేదీలోగా దరఖాస్తులను సమర్పించాలని, ఇంటర్వ్యూలు ఈనెల చివరిలో, లేదా జూలై ప్రారంభంలో నిర్వహిస్తామని తెలిపారు. తక్షణమే విధులలో చేరగల అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఎంపికైన అభ్యర్థి పనితీరు, ప్రాజెక్టు అవసరాలు, పరస్పర అంగీకారం ఆధారంగా, ఈ పదవిలో పీహెచ్.డీ. చేసే అవకాశాలు కూడా ఉన్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పుస్తకాల పేరుతో తల్లిదండ్రుల జేబులకు చిల్లు.

## ప్రైవేట్ స్కూల్సతో బుక్ స్టాల్స్ కుమ్మక్కు.

అక్షర కలం / ఇల్లందు.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు, విద్య అనేది సేవగా ఉండాల్సిన చోట కొందరు ప్రైవేట్ పాఠశాలలు, బుక్ స్టాల్స్ వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయనే విమర్శలు రోజురోజుకూ పెరుగుతున్నాయని,ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాల పేరుతో వేలాది రూపాయల భారం తల్లిదండ్రులపై మోపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వం సూచించిన పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నప్పటికీ, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రత్యేక ప్రచురణ సంస్థల పుస్తకాలను మాత్రమే కొనుగోలు చేయాలని సూచిస్తున్నట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. అంతేకాకుండా, నిర్దిష్ట బుక్ స్టాల్స్ నుంచే పుస్తకాలు కొనుగోలు చేయాలని పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా ఒత్తిడి తీసుకొస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక విద్యార్థికి అవసరమైన పుస్తకాల కోసం అప్పులు చేయాల్సి వస్తుంటే, ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని విద్యార్థి సంఘాలు పేర్కొన్ టున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అప్పులు చేసి అయినా పుస్తకాలు కొనాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తల్లిదండ్రులు వాపోతున్నారు.తల్లిదండ్రుల మనసులో అడగలేనీ ఎన్నో ప్రశ్నలు:అదే సిలబస్‌కు తక్కువ ధరలో పుస్తకాలు అందుబాటులో లేవా?ఎందుకు ఒకే బుక్ స్టాల్‌ను సూచిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు.పుస్తకాల విక్రయాల్లో పాఠశాలలకు ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయా?ఈ వ్యవహారంపై విద్యాశాఖ పర్యవేక్షణ ఎక్కడ ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు ఈ అంశంపై ఎందుకు మాట్లాడటం లేదని వా రు అడుగుతున్నారు.ఇప్పటికైనా ఇల్లందు పరిధిలో ఉన్న విద్యార్ది సంఘాలు అన్నీ కలిసి స్కూల్స్--బుక్ స్టాల్స్ మధ్య ఉన్న వ్యాపార సంబంధాలను వెలుగులోకి తీసుకురావాలని, జిల్లావిద్యాశాఖ, ప్రభత్వం తల్లిదండ్రుల బాధను పట్టించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసే చర్యలను అరికట్టాలని కోరుతున్నారు."పిల్లల చదువు పేరుతో తల్లిదండ్రుల కష్టార్జిత సంపాదనపై భారాలు మోపడం సమంజసమేనా?" అనే ప్రశ్నకు సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్యాలు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ఐటిడిఎ,కుజాతీయ స్థాయిలోగుర్తింపు.

అక్షర కలం / భద్రాచలం




ఐటీడీఏయూనిట్అధికారులుసిబ్బందిఅందరంకలిసిమెలసిఐకమత్యంగా ఉండి ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడి పనిచేయడం వలన అనుకున్నదిసాధించిఐటిడిఏకుజాతీయస్థాయిలోమంచిగుర్తింపు వచ్చేలాకృషిచేశామనిఐటిడిఏప్రాజెక్టుఅధికారిబి.రాహుల్,అన్నారు.శుక్రవారంనాడుఐటిడిఏసమావేశమందిరంలోభద్రాచలంఐటిడిఏకుజాతీయస్థాయిలోగుర్తింపురావడంతో పాటు న్యూఢిల్లీలో విజ్ఞాన భవనంలో జరిగినకార్యక్రమంలోఐదులక్షలరూపాయలరివార్డుప్రకటించిఅందుకున్న సందర్భంగామరియు రెండు వేల ఇరవైనాలుగోసంవత్సరంనుండిరెండువేలఇరవైఆరోసంవత్సరం వరకు సాధించిన సక్సెస్ మీట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ భారతదేశంలో మొత్తం రెండువందలపద్నాలగుఐటీడీఏలుగిరిజనసంక్షేమానికిపాటుపడుతున్నాయని,ఈనెలమూడునాడుక్షేత్రస్థాయిఅధికారులసమావేశం న్యూఢిల్లీలోనివిజ్ఞానభవనంలోజరిగినప్పుడువివిధరాష్ట్రాలు జిల్లాలు కలిపి తొమ్మిదిఅవార్డులుప్రకటించగాగిరిజనసంక్షేమానికిఅహర్నిశలు పాటుపడుతున్నమనభద్రాచలం ఐటిడిఏకు జాతీయస్థాయిలోఉత్తమఐటీడీఏగాఅవార్డుప్రకటించడం జరిగిందని అన్నారు.ఈఅవార్డురావడానికిప్రత్యేకంగాఐటీడీఏయూనిట్అధికారులుసిబ్బందిఅందరూపూర్తిస్థాయిలోసహకరించడంవలనఐటీడీఏ పీవో గా బాధ్యతలు తీసుకున్న దగ్గర నుండి గిరిజనసంక్షేమానికినావంతుసేవలుఅందించాలనిదృక్పథంతోముఖ్యంగా గిరిజనవిద్యపైప్రత్యేక దృష్టి సారించానని,అందుకు గిరిజన విద్యనుపునాదినుండివిద్యార్థులను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, మంచి ఫలితాలువచ్చాయనిఅలాగే పదవతరగతిఅయినతర్వాతగిరిజనవిద్యార్థులువారుఅనుకున్నది సాధించడానికివివిధశాఖలఅధికారులతోకెరీర్.గైడెన్స్.కార్యక్రమంరూపొందించడంజరిగిందనిదాంట్లోకూడామంచి ఫలితాలు వచ్చాయని అన్నారు.ఈ సంవత్సరం వినూత్నరీతిలోఉద్దీపకం వర్క్ బుక్ తో పాటు కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన అంశాలు ప్రాక్టికల్గా పిల్లలచేతచేయించడానికిప్రణాళికల రూపొందిస్తున్నాననిఅన్నారు.అలాగేఅధికారులఅందరిపర్యవేక్షణ వలనఈసంవత్సరంపదోతరగతిఫలితాలు తొంభై మూడుశాతంసాధించడం జరిగిందని,గిరిజనసంస్కృతిసాంప్రదాయాలుఅంతరించిపోకుండామ్యూజియంరూపకల్పనచేయడానికి నా యొక్క సొంత నిర్ణయాలు తీసుకొని గిరిజన సంస్కృతిని ప్రాచుర్యంలోకి తేవడానికి అహర్నిశలు కృషిచేశానని నాతోపాటు అందరూ అధికారులు, క్రింది స్థాయి సిబ్బందిసహకరించడం వలనమ్యూజియంసర్వసుందరంగా తయారుచేయడంవలనరాష్ట్రస్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో మంచిగుర్తింపువచ్చిందనిఅన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట





# కోట్లు పెట్టి డమ్మీ ప్లేయర్లను కొంటున్నారు



### ఐపీఎల్ ఫ్రాంచైజీలపై గవాస్కర్ ఫైర్..!

ఐపీఎల్ 2026 ముగిసిన తరుణంలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఫ్రాంచైజీల తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. లోకల్ లీగ్స్‌లో రాణించారని రూ.కోట్లు పెట్టి కొని, ఐపీఎల్‌లో కేవలం రెండు మ్యాచ్‌లకే పరిమితం చేసే ఆటగాళ్లు 'డమ్మీ'లతో సమానమని మండిపడ్డారు. స్థానిక లీగ్‌లకు, అంతర్జాతీయ స్థాయి బౌలింగ్ ఉండే ఐపీఎల్‌కు చాలా తేడా ఉందని, ఫ్రాంచైజీలు అంచనాలు తలకిందులై డబ్బు వృథా చేసుకుంటున్నాయని ఈ సందర్భంగా సునీల్ గవాస్కర్ పేర్కొన్నారు. ఐపీఎల్ 2026 ముగిసింది. ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తు చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండో టైటిల్‌ను ముద్దాడింది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ ఫ్రాంఛైజీలను ఉద్దేశించి.. టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కొన్ని ఫ్రాంఛైజీలు.. రూ.కోట్లు పెట్టి డమ్మీ క్రికెటర్లను కొంటున్నాయని గవాస్కర్ వ్యాఖ్యానించారు. దీంతో సునీల్ గవాస్కర్.. ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనేది చర్చనీయాంశంగా మారింది. భారత క్రికెట్‌కు ఐపీఎల్ ఎంతోమంది ప్రతిభావంతులను ఇచ్చింది. రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్ బుమ్రా, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా వంటి ప్లేయర్లు ఐపీఎల్ ద్వారానే వెలుగులోకి వచ్చారు. ఇదే సమయంలో పలువురు ఆటగాళ్లు మాత్రం వేలంలో భారీ ధర పలికి.. మైదానంలో అంచనాలను అందుకోలేకపోతున్నారు. రాష్ట్ర, నగర స్థాయి లీగ్‌ల్లో భారీ షాట్లు ఆడటంతో వారిపై ఫ్రాంఛైజీలు ఫోకస్ పెట్టాయి. కానీ ఐపీఎల్‌లో అంతర్జాతీయ స్థాయిలో బౌలింగ్‌ను వారు ఎదుర్కోలేకపోతున్నారు. రాష్ట్ర స్థాయి లీగ్‌లలో బ్యాటింగ్, బౌలింగ్ ప్రమాణాలకు.. ఐపీఎల్‌కు చాలా తేడా ఉంది. కానీ అలాంటి ప్లేయర్ల కోసం ఫ్రాంచైజీలు డబ్బును వృథా చేసుకుంటున్నాయి" అని గవాస్కర్ అన్నారు.



"ఫ్రాంచైజీ రూ.కోట్లు పెట్టి ఆటగాడిని కొనుగోలు చేసి.. అతడిని కేవలం 2 మ్యాచ్‌లకే పరిమితం చేయడం కరెక్టు కాదు. దానికి అసలు అర్థమే లేదు. ఓ ఫ్రాంఛైజీ గనక అలా చేస్తే ఆ ప్లేయర్ డమ్మీ అన్నట్లే లెక్క. ఐపీఎల్ చాలా త్వరగా ఓ ఆటగాడి అసలు సామర్థ్యాన్ని బయటపెడుతుంది. ఇదే ఐపీఎల్ స్పెషాలిటీ. ప్లేయర్‌పై అతిగా అంచనాలు పెట్టుకున్నారా? నిజంగానే భారీ ఇన్నింగ్స్ ఆడే సామర్థ్యం ఉందా? అనేది ఈజీగా తెలిసిపోతుంది. ఒక సీజన్‌లో పెద్దగా ప్రాధాన్యం లేని మ్యాచ్‌లో సత్తాచాటినా.. కొందరు ఆటగాళ్లు అదే ప్రదర్శన ఆధారంగా వచ్చే సీజన్‌కు ఎంపికవుతున్నారు" అని గవాస్కర్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం గవాస్కర్ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఎవరిని ఉద్దేశించి ఆయన ఈ కామెంట్స్ చేశారనే విషయంపై నెట్టింట చర్చ జరుగుతోంది.

## భారీ మూల్యం చెల్లించుకున్న టిమ్ డేవిడ్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆటగాడికి షాక్ తగిలింది. భారీ హిట్టింగ్ చేసే ఆస్ట్రేలియా బ్యాటర్ టిమ్ డేవిడ్ ఐపీఎల్ ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చేసిన చిన్న పొరపాటుతో భారీ మూల్యం చెల్లించుకున్నాడు. క్రమశిక్షణా ఉల్లంఘనకు పాల్పడినందుకు ఒక మ్యాచ్ సస్పెన్షన్, మ్యాచ్ ఫీజులో 50% జరిమానా విధించారు. ఈ నిషేధం కారణంగా, టిమ్ డేవిడ్ ఐపీఎల్ 2027 తొలి మ్యాచ్‌లో ఆడేందుకు అవకాశాన్ని కోల్పోయాడు. ఇది ఐపీఎల్ 2026 సీజన్‌లో అతనికి విధించిన మూడో పనిష్మెంట్ కావడం విశేషం. ఫైనల్ మొదటి ఇన్నింగ్స్‌లో 10వ ఓవర్లో గుజరాత్ టైటాన్స్ వికెట్ పడిన వెంటనే ఇది జరిగింది. అవుటైన తర్వాత, టిమ్ డేవిడ్ ఆన్-ఫీల్డ్ అంపైర్ నితిన్ మీనన్‌పైకి ఐస్ బ్యాగ్‌ను విసిరాడు. మ్యాచ్ రిఫరీ జవగల్ శ్రీనాథ్,

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



## మ్యాజికల్ మే అంటూ త్రిష పోస్ట్..

స్టార్ హీరోయిన్ త్రిష తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. తనకు ఎంతో ఇష్టమైన 'మ్యాజికల్ మే' నెల జ్ఞాపకాలను, ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. "40 ఏళ్ల వయసులో 25 ఏళ్ల అమ్మాయిలా కనిపించడం గొప్ప కాదు.. 20 ఏళ్ల వయసులో ఉన్న యువతులు 40 ఏళ్ల ప్రాయాన్ని చూసి భయపడకుండా, ఆ వయసు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసేలా చేయడమే నా లక్ష్యం" అనే వ్యాఖ్యను కూడా జత చేశారు. దీంతో అది చూసిన వారంతా విజయ్ సీఎం అవ్వడంతో మ్యాజికల్ మే అని క్యాప్షన్ పెట్టారని చర్చించుకుంటున్నారు. వీరి రిలేషన్‌పై ఈ పోస్ట్‌తో హింట్ ఇచ్చారని అంటున్నారు.



## కొత్త మలుపు టీజర్ రిలీజ్

ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొత్త మలుపు'. జూన్ 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. భైరవి ఆర్ధ్యా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి శివ వరప్రసాద్ కేశనకుర్తి దర్శకత్వం వహించగా, తాటి బాలకృష్ణ నిర్మిస్తున్నారు. తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ మూవీని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నటుడు భానుచందర్, ప్రముఖ గాయని సునీత, నిర్మాత సీ కళ్యాణ్, నటుడు రఘుబాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామీణ నేపథ్యంలోని రొమాంటిక్ ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రేమ, సస్పెన్స్, వినోదం సమపాళ్లలో ఉంటాయని చిత్ర యూనిట్ తెలిపింది. ఆకాష్, భైరవి బావ--మరదళ్ల పాత్రల్లో కనిపించనున్నారు. రఘుబాబు, పృథ్వీ, ప్రభావతి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యశ్వంత్ సంగీతం అందించారు. దర్శకుడు శివ వరప్రసాద్ కేశనకుర్తి మాట్లాడుతూ, "రొమాంటిక్ లవ్ సస్పెన్స్ జానర్‌లో ఈ సినిమాను రూపొందించాం. ఆకాష్--భైరవి జోడీ చాలా బాగా కుదిరింది. కోనసీమ అందాలను తెరపై ఆవిష్కరిస్తూ, మంచి కామెడీతో కూడిన కథను ప్రేక్షకులకు అందిస్తున్నాం. జూన్ 12న సినిమా విడుదల కానుంది" అన్నారు. "ఆకాష్ ఎంతో కష్టపడే వ్యక్తి. మంచి స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను.

## దీపికాకు జాన్వీ స్ట్రాంగ్ కౌంటర్?

సినిమా పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత చర్చనీయమైన అంశాల్లో వర్క్ కల్చర్ ఒకటి. ముఖ్యంగా బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీల్లో పని గంటలు, షూటింగ్ విధానం, ఆర్టిస్టులపై ఉండే ఒత్తిడి వంటి అంశాలపై తరుచు చర్చ జరుగుతునే ఉంటుంది. అయితే, ఈ చర్చకు కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె. స్పిరిట్, కల్కి 2 వంటి భారీ ప్రాజెక్ట్‌ల నుంచి ఆమె తప్పుకున్నారనే వార్తలు వచ్చిన తర్వాత.. పని గంటల వివాదం ఇండస్ట్రీ మొత్తం చర్చనీయంగా మారుతుంది. దీపికా పదుకొణె రోజుకు పరిమిత గంటలే పని చేయాలనే నిబంధన పెట్టారని, షూటింగ్ షెడ్యూల్స్ విషయంలో కొన్ని అభిప్రాయ భేదాలు తలెత్తాయని అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో టాలీవుడ్ వర్క్ కల్చర్‌పై రకరకాల కథనాలు వెలువడ్డాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు షూటింగ్‌లు జరుగుతాయని, ఆర్టిస్టులపై భారీ ఒత్తిడి ఉంటుందని కొందరు వ్యాఖ్యానించారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## సీనియర్ సివిల్ జడ్జి కె. అనిత

## మొక్కలు నాటిన న్యాయమూర్తులు, మున్సిపల్ అధికారులు

అక్షరకలం దేవరకొండ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ" పర్యావరణ వారోత్సవాలలో భాగంగా దేవరకొండలో వనమహోత్సవం ఘనంగా జరిగింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక సివిల్ కోర్టు ఆవరణలో ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కమ్ మండల న్యాయ సేవా సంస్థ చైర్పర్సన్ కె. అనిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.వి.ఎస్. హరీష్ బాబు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి. స్నేహ, మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వర రావు విచ్చేశారు. కోర్టు ప్రాంగణంలో వారు మున్సిపల్ అధికారులు, న్యాయవాదులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె. అనిత మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి కనీస కర్తవ్యమని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తమ ఇంట్లో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని బాధ్యతగా సంరక్షించాలని కోరారు. ముఖ్యంగా పుట్టినరోజులు, పండుగలు వంటి ప్రత్యేక రోజుల్లో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటే అలవాటును అలవర్చుకోవాలని ఆమె సూచించారు. మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి మాట్లాడారు. ఈ వనమహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమావత్ సక్రు నాయక్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, మున్సిపల్, కోర్టు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# రాఘవాపురంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ గ్రామసభ



అక్షరకలం బీబీనగర్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, ఉపసర్పంచ్ సిలివేరు కవిత మహేష్, వార్డు సభ్యులు తోరుపునూరి రవి, జక్కి నగేష్, పొట్ట మంగమ్మ, గుంటిమిది విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శి కవిత మరియు గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ నివారణ వంటి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఆత్మస్థైర్యంతో నేర్చుకుంటేనే అన్ని రంగాల్లో రాణింపు -- మల్లు లక్ష్మి



అక్షరకలం నల్గొండ

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో, తగిన సమయంలో ప్రతిదీ నేర్చుకుంటే అన్ని రంగాల్లో రాణించవచ్చని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆమె సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. సమాజంలో నేటికీ లింగవివక్ష కొనసాగుతున్నప్పటికీ మహిళలు పురుషులతో సమానంగా దూసుకుపోతున్నారని కొనియాడారు. నిరుద్యోగులు సమయం వృథా చేయకుండా ఇష్టపడి చదివి లక్ష్యాలను చేరుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమన్నారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వహణ కార్యదర్శి పి. నర్సిరెడ్డి మాట్లాడుతూ.. పేద విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలకు సేవ చేయడమే తమ ట్రస్టు లక్ష్యమన్నారు. వేసవిలో కంప్యూటర్, కరాటే, టైలరింగ్ శిక్షణ ఇచ్చామని, త్వరలోనే ఈ గ్రంథాలయాన్ని డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దనున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రతి నెలా మూడో ఆదివారం దీర్ఘకాలిక రోగులకు ఉచిత మందులు ఇస్తున్నామని, పీజీ ఎకనామిక్స్ ప్రవేశ పరీక్షతో పాటు గ్రూప్-2, బ్యాంక్ పీవోస్, డీఎస్సీ అభ్యర్థులకు అవగాహన సదస్సులు కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఫ్యాకల్టీ పి. శంకర్, ఐద్వా నాయకురాలు ఎం. ప్రభావతి, సరోజ, అనురాధ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 38 ప్రకారం బదిలీలు చేపట్టాలి

## నల్గొండ ప్రభుత్వ వైద్యుల సంఘం డిమాండ్

అక్షరకలం నల్గొండ

ప్రభుత్వ వైద్యుల హక్కులను కాపాడుకోవడానికి, వారి సమస్యల పరిష్కారానికి అందరూ ఐక్యంగా పోరాడాలని నల్గొండ ప్రభుత్వ వైద్యుల సంఘం పిలుపునిచ్చింది. ప్రభుత్వ వైద్యుల సంఘం సెంట్రల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నల్గొండలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.?ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్యుల బదిలీల ప్రక్రియ జీవో నెంబర్ 38 ప్రకారం జరగాల్సి ఉన్నప్పటికీ, కొంతమంది ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల అది నేటికీ అమలు కావడం లేదని మండిపడ్డారు. అధికారుల ఉదాసీన వైఖరికి నిరసనగా తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి వైద్య విభాగం నుండి భారీ మద్దతు లభించింది. ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రాథమిక సభ్యులతో పాటు క్రింది అసోసియేషన్ల సభ్యులు కూడా ఇందులో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.?ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు?నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్?టీఎన్జీవో సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.?జీవో నెంబర్ 38 ని తక్షణమే అమలు చేస్తూ, పారదర్శకంగా



బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలి.?ప్రభుత్వ డాక్టర్ల రిటైర్మెంట్ వయస్సును పెంచే ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి.?వైద్యుల హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం సభ్యులందరూ నిరంతరాయంగా పోరాడాలని, భవిష్యత్తు కార్యాచరణకు కూడా అందరూ సిద్ధంగా ఉండాలని నల్గొండ ప్రభుత్వ వైద్యుల సంఘం స్పష్టం చేసింది.

# నిబంధనల ప్రకారం ప్రతి మూడు నెలలకొకసారి తనిఖీలు

## ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



హాజరైన అఖిలపక్ష నేతలు

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అఖిల పక్ష ప్రతినిధులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయా ఆవరణలో ఉన్న గోదాంకు ఆయన అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆయా పార్టీల రాజకీయ ప్రతినిధులతో కలిసి వారి ఎదురుగా గోదామును తెరిపించి గోదాంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు,వి వి ఫ్యాట్ లను పరిశీలించడమే కాక వివరాలను అడిగి తెలుసుకున్నారు.కాగా ప్రతి మూడు నెలలకు ఒకసారి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచే గోదాములో ఉన్న ఈవీఎంలు, వివి ప్యాడ్ లను పరిశీలించడంలో భాగంగా ఈ తనిఖీ చేసినట్లు ఎన్నికల విభాగం అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ నాయక్, టిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, సిపిఐ (ఎం) నుండి నర్సిరెడ్డి, టిడిపి నుండి ఏ. రవి, ఎంసీపి నుండి ఎండి రఫీ, బిఎస్పి నుండి యాదగిరి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

# గొల్లగూడ డబుల్ ఇళ్లను త్వరగా పూర్తి చేయండి

## --కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో మిగిలి ఉన్న అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నల్గొండ లోని గొల్లగూడ డబుల్ బెడ్రూమ్ గృహ సముదాయాన్ని పరిశీలించారు. గొల్లగూడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అద్దాలు, ఎలక్ట్రికల్ వైరింగ్, విండోలు, వాటర్ ట్యాంకులు, నీటి ట్యాపులు, లైటింగ్, తలుపులు, బాత్రూములు, టాయిలెట్లు, కిచెన్ గదులు, తదితర పనులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే గృహ సముదాయం మొత్తాన్ని శుభ్రపరచి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని , జిమ్, పార్కులు, బస్తీ దవాఖాన, అంగన్వాడి కేంద్రం, జిరాక్స్ సెంటర్, మీ సేవా కేంద్రం, మెడికల్ షాప్, కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ రాజ్ కుమార్ ఆదేశించారు. అదేవిధంగా లే అవుట్ బోర్డులు, దిశా నిర్దేశిక సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. గృహ సముదాయం పరిసర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, వైకుంఠధామం, క్రీడా మైదానం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం మాత్రమే కాకుండా, నివాసితులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఒకేచోట అందుబాటులో ఉండేలా సమగ్ర ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. జిల్లా గృహ నిర్మాణ పీడి రాజ్ కుమార్, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర, కాంట్రాక్టర్ సైదిరెడ్డి, సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం

## --- మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

అక్షరకలం దేవరకొండ

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామంలో శ్రీ మునుకుంట్ల వెంకట్ రెడ్డి గారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ఆయన చేతుల మీదుగా ఉచితంగా కళ్లజోళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... సమాజ సేవా దృక్పథంతో పేద ప్రజల కోసం ఈ క్యాంపును ఏర్పాటు చేసిన మునుకుంట్ల వెంకట్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహించే ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కంటి వ్యాధుల నివారణకు, ముందస్తు గుర్తింపునకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కు క్యాంపు నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిబిర నిర్వాహకులు మునికుంట్ల వెంకట్ రెడ్డి, స్థానిక ఉప సర్పంచ్ కదారి సైదులు, బొడ్డుపల్లి కృష్ణ, వడత్య బాలు, అప్పనాల తిరుమల, గుండాల వెంకట్, మల్లేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఫీజుల భారంతో చదువులు ఆగిపోతున్నాయి ..గార్లపాటి కృష్ణారెడ్డి

## జర్నలిస్టుల పిల్లల ఫీజుల్లో 75 శాతం రాయితీ ఇవ్వాలి డీఈవో కు టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) వినతి

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం



నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లల ఫీజుల్లో 75 శాతం రాయితీ కల్పించాలని కోరుతూ టియుడబ్ల్యు జె (ఐజెయూ) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి సుశీందర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలు పలు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రైవేట్ స్కూళ్లలో వేలాది రూపాయల ఫీజులు చెల్లించాల్సి రావడంతో, జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం ఒత్తిడి చేస్తుండటంతో.. కొందరు విద్యార్థులు ఫీజులు కట్టలేక మధ్యలోనే చదువు మానేసే పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. ఇతర జిల్లాల్లో జర్నలిస్టు కుటుంబాల్లోని ఒకరికి పూర్తి రాయితీ, రెండో వారికి 50శాతం, మరొకరికి 30శాతం చొప్పున రాయితీలు ఇస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. నల్లగొండ జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు కూడా 75శాతం ఫీజు రాయితీ కల్పించేలా ప్రైవేట్ పాఠశాలలకు వెంటనే తగిన ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పరమేష్, సంఘం నాయకులు మాదురి యాదగిరి, ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు అబ్బోజు మదనాచారి, గౌరవ అధ్యక్షులు గంగాధర వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ, కోశాధికారి పొట్టుముత్తు అశోక్, జర్నలిస్టులు వంగాల శ్రీనివాసరెడ్డి, , దశరథ ఎండి. సయ్యద్, ఉయ్యాల లింగయ్య, డివస్ యాదవ్, దొటి శ్రీనివాస్, సోమచంద్రశేఖర్ , , పుర రమేష్, ఎస్. రాంప్రసాద్, టి. శంకర్ పాల్గొన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షులు సుక్క స్వామి జన్మదిన వేడుకలు



అక్షరకలం చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సర్వేల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుక్క స్వామి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానం చేసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,జిల్లా నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి,కత్తుల లక్ష్మయ్య,నరసింహ,జనగాం సర్పంచ్ లోడే రఘు గౌడ్,గంగముల తండా సర్పంచ్ లచ్చు నాయక్,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రెడ్యానాయక్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,చిలువేరు శంకర్,రిపోర్టర్ సింగం కృష్ణ,బోయ అనిల్,ఎర్ర వెంకటేష్,బాలగోని మల్లేష్ గౌడ్,వలిగొండ మాధవులు,బద్దుల యాదగిరి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మిత్రులు,తదితరులు,పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపు



అక్షర కలం : చిట్యాల

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నకరికల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విముల వీరేశం అన్నారు శుక్రవారం చిట్యాల పట్టణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం పాల్గొన్నారు. చిట్యాల బస్టాండ్ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. మొక్కలు నాటడం కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు అని , భవిష్యత్ తరాలకు మనుగడకు ఇది ఎంతో అవసరమని తెలిపారు . నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా, వైస్ చైర్మన్ గుండెబోయిన లక్ష్మి , మున్సిపల్ కమిషనర్ గురు లింగం, , స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

## గ్రామీణ క్రికెట్ ప్రతిభను వెలికితీస్తాం

--- అనురాగ్ నల్గొండ నైట్స్ జెర్సీ ఆవిష్కరణలో అనురాగ్ పల్లా




అక్షరకలం నల్గొండ

టీజీ20 లీగ్‌లో నల్గొండ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న 'అనురాగ్ నల్గొండ నైట్స్' జట్టు అధికారిక జెర్సీని నల్గొండలోని ఎంఎన్ఆర్ కన్వెన్షన్‌లో ఘనంగా ఆవిష్కరించారు. అనురాగ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల పరిధిలోని 30కి పైగా క్రికెట్ అకాడమీల నుండి 700 మంది యువ క్రికెటర్లు, 60 మంది కోచ్‌లు హాజరయ్యారు. ?ఈ సందర్భంగా అనురాగ్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ (స్ట్రాటజీ) అనురాగ్ పల్లా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని క్రికెట్ ప్రతిభను ప్రోత్సహించేందుకు ఐదేళ్ల దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించినట్లు ప్రకటించారు. యువ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి కోచింగ్, ఆధునిక శిక్షణా సదుపాయాలు, ప్రాక్టీస్ మ్యాచ్‌లు, టాలెంట్ హంట్ల ద్వారా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.?జట్టు హెడ్ కోచ్, మాజీ ఫస్ట్ క్లాస్ క్రికెటర్ డి.బి. రవితేజ యువ ఆటగాళ్లకు ఫిట్నెస్, నైపుణ్యాలు, క్రమశిక్షణపై విలువైన సూచనలు చేశారు. అనంతరం అసిస్టెంట్ కోచ్ రోనాల్డ్ రోడ్రిగ్స్, సపోర్ట్ స్టాఫ్‌ను పరిచయం చేసి, జట్టు కొత్త జెర్సీని విడుదల చేశారు. ఈ కార్యక్రమం ఉమ్మడి నల్గొండ జిల్లా క్రికెట్ భవిష్యత్తుకు సరికొత్త దిశను చూపించనుందని క్రీడా వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.



## దివిస్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు






అక్షరకలం చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని దివిస్ లేబరేటరీస్ నందు పర్యావరణ పరిరక్షణ వాతావరణ మార్పులు నివారణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు దివిస్ పరిశ్రమ ఉపాధ్యక్షులు ఎస్. రామకృష్ణ, జి. హేమంత్ కుమార్,అధ్యక్షత వహించారు. వాతావరణ మార్పుల నివారణకు మన చర్యలు అనే అంశంపై ఉద్యోగులందరూ ప్రతిజ్ఞ చేసి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పర్యావరణ హిత జీవన విధానాలను ప్రోత్సహించే పది ఎకో లైఫ్ స్టైల్స్ అంశాలతో రూపొందించిన అవగాహన కరపత్రాన్ని దివిస్ పరిశ్రమ ఉపాధ్యక్షులు రామకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం పరిశ్రమ ఉద్యోగుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ జీవనశైలిని అలవర్చుకోవాలని విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దివిస్ పరిశ్రమ పర్యావరణ పరిరక్షణ విభాగానికి చెందిన అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డి. వి. రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన ప్రదర్శన స్టాల్ ఏర్పాటు చేయబడినది. ఈ స్టాల్ లో దివిస్ ఉద్యోగులు రూపొందించిన పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన వివిధ నమూనాలు ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా దివిస్ పరిశ్రమ ఆవరణలో భారీ స్థాయిలో మొక్కలు నటారు. ఈ కార్యక్రమం మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ అండ్ కెమిస్ట్రీ చేంజ్,న్యూఢిల్లీ సూచనల మేరకు నిర్వహించారు. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాలలో దివిస్ పరిశ్రమ ఉపాధ్యక్షులు ఎస్. రామకృష్ణ,జి. హేమంత్ కుమార్,జనరల్ మేనేజర్లు జి. బాలకిషోర్,పి. సుధాకర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డి.వి రాఘవేంద్రరావు,ఇతర అధికారులు,ఉద్యోగులు,తదితరులు,పాల్గొన్నారు.

## రుద్రవెల్లి, జూలూరు మూసీ బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి-- పొట్ట నరేష్

అక్షరకలం బీబీనగర్



మండల పరిధిలోని రుద్రవెల్లి--జూలూరు గ్రామాల మధ్య మూసీ నదిపై నిలిచిపోయిన బ్రిడ్జి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డీఎస్పీ పార్టీ బీబీనగర్ మండల నాయకుడు పొట్ట నరేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏళ్లుగా ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తికాకపోవడం దురదృష్టకరమన్నారు. వర్షాకాలంలో మూసీ వరదల వల్ల స్థానిక ప్రజలు, విద్యార్థులు, రైతులు రాకపోకలు సాగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో పనులు ప్రారంభమైనప్పటికీ, మళ్లీ మధ్యలోనే నిలిచిపోవడం ప్రజలను నిరాశకు గురిచేస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు, ప్రభుత్వంతో మాట్లాడి అవసరమైన నిధులు విడుదలయ్యేలా చూడాలని కోరారు. ప్రజల దశాబ్దాల కల అయిన ఈ బ్రిడ్జిని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని నరేష్ విజ్ఞప్తి చేశారు.

## గ్రామీణ అభివృద్ధి శాఖ లక్ష్యాలను సాధించాలి.....- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....




మెదక్ /కొల్చారం జూన్05(అక్షర కలం):-

గ్రామీణ అభివృద్ధి శాఖ 2026-2027 సంవత్సరానికి శాఖ లక్ష్యాలను సాధించాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతన మహిళ సంఘాల నమోదు, శ్రీనిధి లోన్స్,ధాన్యం కొనుగోళ్లు,ఇందిరా మహిళా చీరలపంపిణీ,గోదాములు, వ్యవసాయ ఉత్పత్తులు, సోలార్ పంపు సెట్లు, పెట్రోల్ బంకులు, చేయూత పింఛన్ల లో లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, అడిషనల్ గ్రామీణ అభివృద్ధి అధికారి సరస్వతి, శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులుగా సిరికొండ మధు....

### సాగర్ కన్వీనర్‌గా చంద్రమౌళి నాయక్ నియామకం...

అక్షర కలం నాగార్జున సాగర్ / నందికొండ

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులుగా సిరికొండ మధు, అలాగే నాగార్జున సాగర్ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్‌గా చంద్రమౌళి నాయక్ నియమితులయ్యారు. శుక్రవారం ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమితులైన సిరికొండ మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆశయాలకు అనుగుణంగా ఫోరరాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులందరినీ ఏకం చేసి,వారి హక్కుల సాధన కోసం నిరంతరం అండగా ఉంటామని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్‌కు,ఫోరం కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు,అనంతరం నాగార్జున సాగర్ కన్వీనర్ చంద్రమౌళి నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే హైస్కూల్,కళాశాల విభాగాల్లో విద్యార్థి నాయకుడిగా పనిచేస్తూ సామాజిక సేవా రంగంలో ఉన్నానని తెలిపారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం టౌన్ అధ్యక్షుడిగా,జిల్లా ఉపాధ్యక్షుడిగా నిరంతరం సామాజిక న్యాయం కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్నట్లు పేర్కొన్నారు,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2008 నుండి జాయింట్ యాక్షన్ కమిటీ లో ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేసి,ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించానని చంద్రమౌళి నాయక్ గుర్తుచేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో లాఠీ దెబ్బలకు,కేసులకు బెదరకుండా పోరాడానని,ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ ప్రజాసేవ చేస్తున్నానని చెప్పారు,ఉద్యమకారుల సంక్షేమం కోసం,వారి హక్కుల సాధన కోసం నాగార్జున సాగర్ ఫోరరాన్ని బలోపేతం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి,తోటి ఉద్యమకారులకు ఈ సందర్భంగా చంద్రమౌళి నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## స్పా సెంటర్లలో అసాంఘీక కార్యకలాపాలు

### మల్కాజిగికి ప్రాంతంలో ఏకకాలంలో దాడులు

### 113 స్పా సెంటర్లపై పోలీసుల తనిఖీలు

హైదరాబాద్,

నగరంలో మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పలు స్పా సెంటర్లపై పోలీస్ బృందాలు శుక్రవారం ఏకకాలంలో ఆకస్మిక దాడులు నిర్వహించాయి. దాదాపు 500 మంది పోలీసులు.. బృందాలుగా ఏర్పడి 113 స్పా సెంటర్లపై ముకుమ్మడిగా తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పలు స్పా సెంటర్లలో అక్రమాలతోపాటు అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కస్టమర్లకు సంబంధించిన డేటా రిజిస్టర్‌ను సైతం స్పా సెంటర్ నిర్వాహకులు మెయింటెయిన్ చేయడం లేదని గుర్తించారు. అలాగే స్పా సెంటర్లకు రెంటుకు ఇస్తున్న ఓనర్లను కూడా ఈ సందర్భంగా పోలీసులు విచారించారు. స్పా సెంటర్ల నుంచి రెంట్ తీసుకోవడం తప్ప.. అందులో ఏం జరుగుతుందో కూడా ఓనర్లు పట్టించుకోవడం లేదని పోలీసుల విచారణలో బహిర్గతమైంది. కొన్ని స్పా సెంటర్లలో అక్రమాలు జరుగుతున్నాయని గుర్తించి కూడా.. ఇంటి ఓనర్లు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని పోలీసులు గుర్తించారు. నగరంలోని స్పా సెంటర్ల భారీగా ఉన్నాయి. వీటిలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయంటూ అడపాదడపా పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో ఆయా ఫిర్యాదుల మేరకు పోలీసులు దాడులు చేస్తున్నారు. సందర్భంగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కానీ నగరంలో ఒకే సారి భారీగా స్పా సెంటర్లపై పోలీసులు ఏకకాలంలో దాడులు చేయడం ఇదే ప్రథమం. అలాగే స్పా సెంటర్ల నిర్వహణ విషయంలో కఠిన నిబంధనలు అమలు చేయాలని.. పోలీస్ ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు. స్పా ముసుగులో అసాంఘిక చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా.. వీటికి అడ్డుకట్ట వేయవచ్చని పోలీసులకు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి అంటే రోడ్లు, బిల్డింగ్‌లు మాత్రమే కాదు... ప్రజలకు ఉపాధి కల్పించడమే నిజమైన అభివృద్ధి: మాజీ మంత్రి హరీశ్ రావు

**అక్షర కలం సిద్దిపేట జూన్ 05:**

సిద్దిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన అద్వితీయ ఎంటర్‌ప్రైజెస్ దుస్తుల తయారీ పరిశ్రమను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేవలం నాలుగు రోడ్లు, బిల్డింగ్‌లు, కాలేజీలు, గుళ్లు కట్టడం లేదా కొమటిచెరువు గట్టును అభివృద్ధి చేయడం మాత్రమే నిజమైన అభివృద్ధి కాదని, ప్రజలకు ఉపాధి కల్పించి, వారి కాళ్ల మీద వారు నిలబడేలా చేయడమే అసలైన అభివృద్ధి అని స్పష్టం చేశారు. ఒక ప్రజాప్రతినిధిగా సిద్దిపేట మహిళలకు, గృహిణులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలనే తన కల ఈరోజు టెక్ లైన్ మరియు అద్వితీయ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిజమవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల యూనిఫామ్స్ ఆర్డర్లతో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ, ఒక మహిళగా అద్భుతంగా రాణిస్తున్న టెక్ లైన్ అధినేత్రి శ్రీమతి భువనేశ్వరి కృషిని హరీశ్ రావుఅభినందించారు. ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుని, లాభాల కంటే పదిమందికి ఉపాధి చూపించాలనే ఉద్దేశంతో ప్రశాంత్ నగర్‌లో ఈ పరిశ్రమను నెలకొల్పిన కో-ఆపరేటివ్ చైర్మన్ తోట శ్రీకాంత్ రెడ్డి, వారి



బృందాన్ని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ప్రస్తుతం ఇక్కడ 70 మంది మహిళలు పని చేస్తున్నారని, త్వరలోనే 100 మంది స్టిచ్చింగ్, మరో 100 మంది ప్యాకింగ్ విభాగాల్లో... మొత్తంగా 200 మంది మహిళలకు ప్రత్యక్షంగా ఉపాధి లభించనుందని ఆయన తెలిపారు. సాధారణంగా నెల రోజుల్లో నేర్చుకునే పనిని సిద్దిపేట మహిళలు తమ నైపుణ్యంతో కేవలం 4 రోజుల్లోనే నేర్చుకున్నారని భువనేశ్వరి చెప్పడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. మహిళలంతా క్రమశిక్షణతో, నాణ్యతతో పనిచేసి ఈ సంస్థకు మంచి బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని పిలుపునిచ్చారు. పనితనం బాగుంటే భువనేశ్వరి మరిన్ని ఆర్డర్లు ఇస్తారని, తద్వారా ఈ 200 మంది ఉపాధి రేపు 400, ఆపై 800 మందికి పెరుగుతుందని వివరించారు. గతంలో సిద్దిపేటలో 6 వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇచ్చినప్పటికీ, అవి కేవలం ఇళ్ల వరకు మాత్రమే పరిమితమయ్యాయని కానీ కమర్షియల్‌గా, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే అద్వితీయ సంస్థలో ఏర్పాటు చేసిన అధునాతన లేటెస్ట్ టెక్నాలజీ మిషన్లు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. మహిళల శ్రమ, క్వాలిటీ ఆధారంగానే సిద్దిపేట భవిష్యత్తులో భారతదేశానికి రెండవ సోలాపూర్ గామారే అవకాశం ఉందన్నారు. ఈ సంస్థను మరింత విస్తరించేందుకు వీలుగా కొన్ని ఇంజనీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీలతో తానే స్వయంగా మాట్లాడి మరిన్ని ఆర్డర్లు వచ్చేలా శ్రీకాంత్ రెడ్డికి పూర్తి సహకారం అందిస్తానని హరీశ్ రావుహామీ ఇచ్చారు. దేశంలో రూ. 60,000 కోట్ల టెక్స్‌టైల్ బిజినెస్‌లో 70% స్టిచ్చింగ్ రంగానిదేనని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సంస్థను తమ సొంత సంస్థగా భావించి కష్టపడితే, సంస్థ బలపడి తద్వారా మహిళల వేతనాలు కూడా పెరుగుతాయని చెబుతూ ఉద్యోగినులకు ఆయన ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.

## మరికల్ బోడి బాల్రాజ్ మరణం

**– సూర్యచంద్ర ఫౌండేషన్ నేత ఎస్. సూర్య మోహన్ రెడ్డి బాధిత కుటుంబానికి 5000 రూ ఆర్థిక సహాయం ;**



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,05)**

మరికల్ గ్రామంలో కీర్తిశేషులు బోడి బాల్రాజ్ పరమపదించారు. ఈ దుఃఖకర ఘటన గురించి తెలిసిన వెంటనే సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎస్. సూర్య మోహన్ రెడ్డి వెంటనే స్పందించి మరణించిన కుటుంబాన్ని పరామర్శించారు. సూర్య మోహన్ రెడ్డి ఆయన నేతృత్వం వహిస్తున్న ఫౌండేషన్ తరఫున బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల కాంగ్రెస్ నేతలు, స్థానిక నాయకులు మరియు యువకులు ,పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ఇచ్చారు.

## మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహణ



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,05)**

నారాయణపేట జిల్లా అప్పంపల్లి గ్రామంలో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మొక్కలు నాటి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో పృథ్వీరాజ్ గారు హాజరై పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను గ్రామ యువతకు, ప్రజలకు వివరించారు. అలాగే గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ రోడ్లపై ఉన్న చెత్తను స్వయంగా తొలగించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా మేరా యువ భారత్ జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామ పెద్దలు , యువకులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సర్పంచ్ కళ్యాణి అనిల్ రెడ్డి మాట్లాడుతూ, మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం యువ మండల వికాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ యువతకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ కురమూర్తి పంచాయతీ కార్యదర్శి జ్యోతి , వైద్యులు శ్రావణి , గ్రామ పెద్దలు వై. కృష్ణ రెడ్డి,బి. అనంత్ రెడ్డి, దామోదర్ రెడ్డి, దండు రామచంద్ర రెడ్డి, వై తిరుపతిరెడ్డి ఎస్. శ్రీనివాస్ రెడ్డి, యువకులు, మహిళలు తదితరులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని ప్రతిజ్ఞ చేశారు.

## వర్షాల నేపథ్యంలో రైతుల ఆందోళన...

**చింతమడక వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు అండగా వంగ రాజేశ్వర్ రెడ్డి**

**చింతమడక వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన లివంగ రాజేశ్వర్ రెడ్డి**

**రైతుల సమస్యలు లితెలుసుకొని అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన వంగ రాజేశ్వర్ రెడ్డి**

**అక్షర కలం సిద్దిపేట 05:**

సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వడ్ల కొనుగోళ్లు ఆలస్యం కావడం, లారీలు సకాలంలో అందుబాటులో లేకపోవడంతో ధాన్యం కేంద్రాల్లోనే పేరుకుపోయిందని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాబోయే రోజుల్లో వర్ష సూచనలు ఉన్నందున ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై వెంటనే స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, వెంటనే అదనపు లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని త్వరితగతిన తరలించే చర్యలు చేపట్టాలని కోరారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. రైతుల శ్రమకు తగిన ఫలితం అందేలా ప్రతి సమస్య పరిష్కారానికి తాను అండగా ఉంటానని వంగ రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.



## రైతుల సమస్యలపై స్పందించిన ఎస్పీ....

**- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సమస్యలపై ఆరా....**

**- లారీలు, టార్పాలిన్ల ఏర్పాటుకు అధికారులకు ఆదేశాలు.....**

**- మెదక్ జిల్లా ఎస్పీ డి. వి శ్రీనివాస రావు....**

**మెదక్ /కొల్చారం జూన్ 05(అక్షర కలం):-**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేందుకు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.



శ్రీనివాసరావు శుక్రవారం మెదక్ లోని దయరా పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్‌రెడ్డి, ఎస్ఐ నారాయణతో కలిసి కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించేందుకు సరిపడా లారీలు అందుబాటులో లేక కొనుగోలు ప్రక్రియ ఆలస్యమవుతోందని రైతులు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు బ్లాక్ టార్పాలిన్లు అవసరమని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన ఎస్పీ, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌తో ఫోన్‌లో మాట్లాడి రైతులకు అవసరమైన టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనికి స్పందించిన అదనపు కలెక్టర్ తక్షణమే అవసరమైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ధాన్యం రవాణాకు అవసరమైన లారీల కొరతపై కూడా ఎస్పీ స్పందించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని రైతులకు లారీలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డీఎస్పీ ప్రసన్నకుమార్‌ను ఆదేశించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు అప్రమత్తంగావ్యవహరించాలని, సమస్యల పరిష్కారానికి సమన్వయంతోపనిచేయాలని సూచించారు. రైతుల సంక్షేమానికి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ సహకారం అందిస్తారని, రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగంతో కలిసి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.

## వేగంగా ధాన్యం కొనుగోలు జరగాలి....

**- పక్కగా జనగణన జరగాలి...**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

**మెదక్ /కొల్చారం జూన్ 05(అక్షర కలం):-**

వేగంగా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా



సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సింగ్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , జన గణనను డిఎంసిఎస్, డిఎస్ఓ, ఆర్డిఓ, తాహాసిల్దార్, జన గణన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ అత్యంత వేగంగా ధాన్యం కొనుగోలు జరగాలని, ధాన్యం పూర్తి అయిన కేంద్రాల్లోని సిబ్బంది, వాహనాలు , వస్తు సామాగ్రిని, హమాలిలను ధాన్యం నిలువ ఉన్న కేంద్రాల్లో పని చేయించాలన్నారు. మిల్లులో అతి త్వరగా ధాన్యం అన్లోడింగ్ జరగాలని అధికారులను ఆదేశించారు. జన గణన పక్కగా చేయాలన్నారు. జన గణన లో ప్రజల యొక్క సమాచారం పక్కగా నమోదు చేసి ఆన్లైన్ ఆప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మెదక్ అర్బన్ ఫారెస్ట్ పార్కుల గొప్పతనాన్ని పర్యాటకులకు ప్రాచుర్యం కల్పించాలి..... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్ /కొల్చారం జూన్05(అక్షర కలం):-**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామం వన్ యోజన అటవీ పార్కు నందు నిర్వహించిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్). హైదరాబాదు నుండి రత్నాకర్, డి ఎఫ్ ఓ జోజి, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వేణు, సంబంధిత ఎఫ్ ఆర్ ఓ ,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, యాదగిరి, శర్మ రాజశేఖర్ సర్పంచ్ యాదగిరి, ఉపసర్పంచ్ ప్రసాద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. అనంతరం అటవీ శాఖ ఏర్పాటు పర్యావరణ పరిరక్షణపై జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రకారం జిల్లాలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏక్ పెడ్ మా కే నామ్' ప్రతి భారతీయుడిని తమ తల్లి మరియు భూమాత గౌరవార్థం ఒక మొక్కను నాటమని ప్రోత్సహించే ఒక హృదయపూర్వక దేశవ్యాప్త పర్యావరణ ఉద్యమం. అన్నారు. ఇది మాతృత్వంలోని పోషణ స్ఫూర్తిని, ప్రకృతి యొక్క జీవనాధార శక్తితో అనుసంధానించి, మరింత పచ్చని గ్రహాన్ని పెంపొందుతుంది అన్నారు. మొక్కలు నాటుతున్నప్పుడు, మీ అమ్మ ప్రేమను, త్యాగాలను గౌరవించడానికి ఒక్క క్షణం కేటాయించాలని హితవు పలికారు. మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారాల అనే నినాదంతో ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటినీ సంరక్షించి భవిష్యత్తులో వృక్షాలుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. అటవీ సంపద సంరక్షణ, జీవ వైవిధ్యం పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణకు సంబంధించి అంశాలపై విద్యార్థి దశ నుండే తెలుసుకోవాలన్నారు. జిల్లాలో 24% అటవీ సంపద ఉందని ,జిల్లాలో నర్సాపూర్, వడియారం, పరికిబండ, మనోరాబాద్ అర్బన్ ఫారెస్ట్ పార్కులను హైలెట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ఫారెస్ట్ కు పిల్లలకు ప్రత్యేక టూర్ అరేంజ్ చేసి వారందరికీ జిల్లాలో అటవీ సంపద ఫారెస్ట్ పార్కులు మొక్కల వల్ల భావితరాలకు ఉపయోగం సంబంధిత విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో అటవీ సంపదను పరిరక్షించడంలో అటవీశాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. భవిష్యత్ తరాలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేలా అడవులను సంరక్షించేందుకు ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నారని వివరించారు. జిల్లాస్థాయి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా అర్బన్ ఫారెస్ట్ పార్కుల పర్యాటకులకు ప్రాచుర్యం పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రత్నాక జోహారీ మాట్లాడుతూ జిల్లాలో వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని మానవాళి మనుగడకు చెట్లే ప్రతిరూపంగా ఉంటాయన్నారు విశాఖపట్నంలో సునామీ ఏర్పడినప్పుడు చెట్లు ఉన్న ప్రాంతాలలో దాని యొక్క తాకిడి చాలా తక్కువ మొత్తంలో ఉన్నది అంటే చెట్ల యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ అటవీ శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు జిల్లా అధికారులు ,ప్రజా ప్రతినిధులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955